# నేటిధాత్రి

నిష్పాక్షికమైన వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

Saturday 24-5-2024 Pages :14 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 44 Rs 6.00



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్





Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888





# Asking For Cross Voting Is Nothing But Suicidal

- Cross voting is only tick and propaganda of inefficient people
- No voter can heed whatever a political party say
- All of a sudden people never change their mind
- Is it possible such cross voting?
- If it is true what is the use of campaigning for months together?
- What is the need of sped crores of rupees?
- If cross voting is true, it just require two days enough
- People are very intelligent
- Since seven decades they elected whom they want
- They kept a party aside which they feel not proper
- People have their own opinion on voting
- They give power to a party which they feel efficient
- In a democracy victory always be side with people
- Leaders always servants to the society
- Before enlightened people no leaders can exhibit his greatness
- Any leader who felt that he is guiding the people means is nothing but foolishness

HYDERBAD,NETIDHATHRI:

Without any alliance how can a party ask the people to vote in favour of its opponent party? Is it possible? After hectic discussions for months together even if some parties form alliance, they have to enlighten the people on their seat sharing every time during their campaign. Even then also some people may not get any idea about such alliances. In such situations, if any party ask the people to vote in favour of a particular party may not convince the people to vote as per the wish of that party. People never turn against or in favour of a particular party at that very movement as per the direction of a party. When we think logically, such thing never happened because doing like that it will turn into suicidal for that particular party. It is nothing but burying its political future. Every party struggles to get every vote to cost in favour of it but never says for cross voting which has suicidal effect on its existence. If any two parties come for an understanding during elections then there will be chance of mutually asking the people to vote in favour of them. Now parliament elections completed. Votes are now safe in EVM machines. At this time for all astonishment there prevails wide spread propaganda about BRS asked the people to cost their vote in favour of BJP. There is also saying that after coming to on conclusion that party lost confidence among the people, the BRS leaders indirectly indicated the people to vote in favour of BJP. It is nothing but bad propaganda. If there are any proofs for such indications, such videos and audios might have already appeared in social media. Without any proofs making such propaganda is not considered as ethical practice. The opposition parties may spread such news in media for their own political benefit. When proofs are not present it can't be treated as genuine but people think them as nothing but 'true lies'.

Those who treated themselves as skilful analysts generally bring forth such issues.Some political leaders fell in this trap and began to believe such analysis. Karimnagar BRS candidate Vinodkumar also fell in such trap of propaganda and announced that he is going to lose his Karimnagar seat. He also mentioned about cross voting. All of a sudden such cross voting is not at all possible. He knows well this fact. As per the opinion expressed by him if cross voting occurs, it never happened then and there but it will takes place like water under mat for long time for months together. Is Vinodkumar has no idea about who are his real followers and who are digging pits on backside? Vinodkumar always speaks about what is happening around the world. It is unfortunate that why he didn't know about what is happening in his parliamentary constituency? If the people feel Bandi Sanjay has done something for the constituency, then automatically they will incline towards him. If they have feeling against him then they will vote in favour of Vinodkumar. This is the straight away logic. Then there is no question of logic of crossing voting. Are people in a position to heed the words of Vinod kumar opponents? Why these surmises arise? How it happened and how this propaganda takes place? Cross voting took place in Telangana in large scale is the prevailing propaganda in the state. Lot of discussions are going on in the state regarding this. What is he meaning of cross voting? For this question there is no answer from anybody. This word has been used in widespread manner during elections. There is no specific definition for this word. What saying here is the votes of one party has been voted in favour of another party. How it is possible? When Parliament and Assembly elections held at a time, then there is a possibility of cross voting. It can be said as reasonable logic. This also won't have either any specific calculations or proofs.

Every time political parties used to raise logic. This may be different before elections, at the time of elections and at the time of counting of votes. Media also behave like this. Nobody is ready to expose what is real. Here is one simple question. Why people indulge in cross voting. What is the necessity for them for doing so? Whoever person say in his own way but people vote in determined manner. They simply give their vote in favour of whom they to decide to vote. Even parties distribute money, people accept it, but cost their vote as per their will. Political leaders habituated the people for money. Now they reached to a stage to feel, 'this money distributing also ours'. Political parties are habituating the people to accept money and saying them to cost the vote only in favour their political party. People are determined to whom they have to vote. Then how this cross voting question arises? They never change their mind immediately after the indication given by any party. During these Parliamentary elections, it is said that Cross voting occurred and BRS votes were transferred to BJP. This logic is new and not acceptable. How Vinod Kumar also came to one conclusion on cross voting. If he knows it in before why he did not took proper steps to prevent this? There is no answer for this question. Three months before the elections he had been participated in campaign. He visited every village and made house to house campaign. Crores of rupees spent. Now before results to declare, he is telling the future about his defeat. The words of whom, the people have to relay? Any party will ask the people to vote in favour of it. Then how it is possible for asking to give vote in favour of another party? In local elections it may become possible because the number of voters less and campaigning period is also very less. This word 'cross voting' only spread during the time of elections. Later this word never been heard. This never happens in between political parties but if a candidate feels that he will be defeated, then there may be a chance of such agreement between two candidates in fray. This also happen only sufficient days before the elections. So 'cross voting' is nothing but trash.

Scan QR to hear and read this news in our Netidhatri

నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి
TELUGU DAILY
వసంతాల అక్షరోద్యమం



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



శనివారం 25-05-2024 పేజీలు : 14 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 47 రూ॥ 6.00


## చిత్రపురిలో చిత్రవిచిత్ర దోపిడీ విన్యాసాలు - ఎపిసోడ్-5

# చిత్రపురికి నేటిధాత్రి అండ




## చిత్రపురిలో దశాబ్దాల మోసాలపై నేటిధాత్రి అక్షర కవాతు





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888



## అనిల్ వెనుక వున్న పెద్దల బాగోతాలన్నీ బైటపెడతాం



- ఫలించిన నేటిధాత్రి అక్షర పోరాటం
- అనిల్ అరెస్టుతో కార్మికులలో వెల్లివిరిసిన సంతోషం.
- నేటిధాత్రికి అభినందనల పర్వం.
- చిత్రపురిలో పె(గ)ద్దలు చేసిన అరాచకాలపై గళం విప్పుతున్న కార్మికులు.
- నేటిధాత్రితో ఒక్కసారిగా కార్మికులకు వచ్చిన ధైర్యం.
- చిత్రపురి చిట్టాలన్నీ విప్పుతాం.
- చీకటి కోణాలన్నీ వెలుగులోకి తెస్తాం.
- దోచుకున్న వారి బండారం బైట పెడతాం.
- జనం ముందు దోషులుగా నిలబెడతాం.
- తిన్నదంతా కక్కిస్తాం..
- అప్పటిదాకా నేటిధాత్రి విశ్రమించదు.
- అనిల్ అరాచాలు వెలుగులోకి తెచ్చాం.
- ప్రభుత్వం స్పందించేలా వార్తలు రాశాం.
- తప్పులు చేస్తున్నారని ప్రతిసారీ హెచ్చరిస్తూనే వున్నాం.
- కార్మికులకు అన్యాయం చెయొద్దని సూచిస్తూనే వున్నాం.
- అనిల్ పెడచెవిన పెట్టాడు...కటకటాలపాలయ్యాడు.
- నేటిధాత్రి ఇక్కడితో ఆగిపోదు...
- ఇప్పుడే అసలు కథ మొదలైంది.
- కార్మికులకు అన్యాయం చేసిన వారి భరతం పడతాం.

14లో

నిఖార్సయిన వార్తల నిజరూపం
నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలోకి అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

శనివారం 25-05-2024 పేజీలు : 14 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 47 రూ॥ 6.00

# మేము పోరాటం చేస్తాం



- అన్నిరకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాలి
- ఎమ్మెల్సీ గా రాకేష్ రెడ్డిని గెలిపించి ప్రశ్నించే గొంతును శాసనమండలికి పంపించాలి
- పట్టభద్రుల ఎమ్మెల్సీకల్లో ఎప్పుడైనా బిఆర్ఎస్ గెలిచింది. ఇప్పుడు కూడా గెలవబోతున్నం
- కాంగ్రెస్ పని అయిపోయింది. ఆరు నెలల్లో మోసాలు అర్థం అయ్యాయి.
- బస్సు తప్ప అంతా తుస్స్..బాండ్ పేపర్లు పంచి వచ్చి మోసం
- ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు.
- మహాలక్ష్మి, రుణమాఫీ, భరోసా, బోనస్, నిరుద్యోగ భృతి, పింఛన్లు, తులం బంగారం, స్కూటీలు... ఇవన్నీ కాంగ్రెస్ మోసాలు.
- వద్దురా నాయనా ఈ కాంగ్రెస్ పాలన అని ప్రజలు బాధ పడుతున్నారు.
- ఆరు గ్యారెంటీలు అమలు చేయకుంటే ప్రజలు తిరగబడతారు.
- కాంగ్రెస్ కి ఓటు వేయడం అంటే వారి మోసాలను అంగీకరించినట్లే.
- ఖమ్మం జిల్లా బోనకల్ లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**ఖమ్మం,నేటిధాత్రి:**
అన్ని రకాల వరి ధాన్యానికి రూ. 500 బోనస్ ప్రకటించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సన్నవడ్లు, దొడ్డు వడ్లని కాకుండా అన్నిరకాల వడ్లకు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఖమ్మం జిల్లాలో రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. రైతు సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. జీలుగు విత్తనాలు ఇవ్వడం లేదని హరీష్ రావుకు రైతులు చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతుల ఫోన్ నుంచి తల్లాడ ఏవోకు ఫోన్ చేసి మాట్లాడారు. రైతులకు జీలుగు విత్తనాలు ఎందుకు ఇవ్వడం లేదంటూ ఏవోను హరీష్ రావు ప్రశ్నించారు. రైతులకు రేపటి నుంచి జీలుగు విత్తనాలు సరఫరా చేస్తామని ఏవో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో అధికారంలోకి వచ్చిందన్నారు. రైతులకు ఇస్తానన్న రుణమాఫీ నేటికీ ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు అమలు చేయట్లేదని ప్రశ్నించారు. ధాన్యానికి ఇస్తానన్న బోనస్ నేటికీ అమలు కాలేదన్నారు. రేవంత్ ప్రభుత్వం బోనస్ అమలు చేయకపోతే వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో రైతులతో కలసి అసెంబ్లీ ముట్టడిస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు.



14 లో

# మోసపోతే గోస పడతాం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌ను గెలిపించండి
- నకిరేకల్ ప్రచారంలో బిఆర్ఎస్ నేత కేటీఆర్



## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఈసీ అంగీకారం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
జూన్ 2వ తేదీ. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి

14 లో



## ధూమ్‌ధామ్‌గా వేడుకలు చేపట్టాలి

- తెలంగాణ అవతరణ వేడుకలకు ఈసీ అనుమతి
- ఘనంగా దశాబ్ది వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు
- అధికారులతో సమీక్షించి సూచనలు చేసిన సీఎస్

14 లో



## కిషన్ రెడ్డి మా బ్రాండ్ అంబాసిడర్

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరిక జరిగితే సన్మానిస్తా
- ప్రధాని మోదీ ఎక్కడికెళితే అక్కడి టోపీ పెట్టేస్తున్నారు
- కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్య

14 లో



## సోనియాను ఏ హోదాలో ఆహ్వానిస్తారు

- కాంగ్రెస్ మయాంలో పరాయి పాలన
- ప్రతిదీ ఢిల్లీ ఆదేశాల మేరకు చేయాల్సిందే
- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

**సూర్యాపేట,నేటిధాత్రి:**
జూన్ 2న సోనియా గాంధీని ఏ హోదాలో రాష్ట్రానికి పిలుస్తారని సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం మళ్లీ పరాయి పాలనలోకి వెళ్లిందని జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి

14 లో

# రికాంలేని రిజిస్ట్రార్ల ఆమ్దానీ? రిజిస్ట్రార్ దందా!

## ఆ ఇంటి సభ్యుల ఇష్టా రాజ్యం!




- రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఇంటి యజమానే అన్నీ!?
- రిజిస్ట్రార్ సంతకం తప్ప...అన్నీ పనులు, వాళ్లే చేస్తారు! చూస్తారు?
- మీసేవలో కుమారుడు!అతనే జూనియర్ అసిస్టెంట్ పని చేస్తాడు...రిజిస్ట్రేషన్ పనులు చక్కదిద్దుతాడు..
- డాక్యుమెంట్ రైటర్‌గా కూతురు!
- కార్యాలయ తాళాలు, డాక్యుమెంటు ఫీజులు, లంచాలు వాళ్ల చేతికే?

రేపటి మీ "నేటిధాత్రి"లో ఎక్స్ క్లూజివ్ గా



- హాస్పిటల్ నిర్లక్ష్యం? హాస్పిటల్ ఎదుట ఆందోళనకు దిగిన పేషెంట్ బంధువులు
- ట్రీట్మెంట్ పేరుతో లక్షల్లో వసూలు, రోజా మినిమం ఒక లక్ష, లేదంటే 50వేలు కట్టాల్సిందే అని బాధితుల ఆవేదన
- పేరుకే "ఉత్త"మ సేవ హాస్పిటల్ అవార్డ్, అయితే పైసలుండాలి లేదా ఇన్సూరెన్స్ ఉండాలి అంటున్న జనాలు

# "రక్షణ"లేని "సంరక్ష"?




పోలీసుల సమక్షంలో పేషెంట్ ను అంబులెన్స్ లో హైదరాబాద్ కు







ఇన్సూరెన్స్ కంపెనీ కి హాస్పిటల్ వారు రాసిన లేఖ. ఇన్సూరెన్స్ రెస్పాన్స్ బిలిటి హాస్పిటల్ దే అని రాసిన యాజమాన్యం.

- పది రోజులు ట్రీట్మెంట్ తరువాత సీరియస్ అంటూ హైదరాబాద్ వెళ్లాలని అన్న యాజమాన్యం
- హాస్పిటల్ పైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేసిన బంధువులు
- పోలీసుల జోక్యంతో బాధిత మహిళకు న్యాయం
- ట్రీట్మెంట్ కొరకు హైదరాబాద్ తరలించిన బంధువులు
- "నటరాజ శ్రీ స్వామి" నీకిది న్యాయమా అంటున్న వరంగల్ తూర్పు బాధితులు

**నేటిధాత్రి, వరంగల్**
వరంగల్ తూర్పు పరిధిలో, వెంకట్రామా జంక్షన్ వద్ద గల సంరక్ష హాస్పిటల్ నందు, ఈనెల 11న వరంగల్ చార్బౌలి ప్రాంతానికి చెందిన వాణి అనే మహిళ మూత్రపిండాల సమస్యతో ఆసుపత్రిలో చేరగా తనకున్న హెల్త్ కార్డు ద్వారా ట్రీట్మెంట్ అందిస్తామని చెప్పి, దాదాపు 13 రోజులుగా ఆసుపత్రిలో ట్రీట్మెంట్ చేస్తూ, హెల్త్ కార్డు ఉన్నందువలన డబ్బులు కట్టాల్సిన అవసరం లేదు, కేవలం మెడికల్ షాప్ వరకు బిల్లులు చెల్లిస్తే చాలు అని హాస్పిటల్ వర్గాలు చెప్పినట్లు రోగి బంధువులు తెలుపుతున్నారు. మూత్రపిండాల సమస్యతో ఆసుపత్రిలో చికిత్స కోసం చేరగా, నేడు పేషెంట్ పరిస్థితి విషమంగా ఉంది అని, హైదరాబాదుకు వెళ్ళండి అంటూ హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యంగా తెలుపగా హాస్పిటల్లోనే ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు. తన భార్య పరిస్థితి ఆవేదన చూసి భర్తకు హాస్పిటల్లోనే స్ట్రోక్ వచ్చినట్లు బంధువులు తెలిపారు. వెంటనే అదే హాస్పిటల్లో అతనికి స్టంట్ వేశారు సదరు డాక్టర్లు మూడు లక్షల రూపాయలు స్టంట్ వేసినందుకు బిల్ అయినట్లు తెలుస్తోంది. ఒకే హాస్పిటల్లో అటు తల్లి, ఇటు తండ్రి ఇద్దరు అడ్మిట్ అయి ఉండటం వల్ల దుంఖం, ఆందోళనతో ఉన్న కుటుంబ సభ్యులకు తమ తల్లి ఆరోగ్యం బాలేదు హైదరాబాద్ తీసుకెళ్లండి అని డాక్టర్లు చెప్పడంతో వారికి

8 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
25-05-2024 శనివారం

## విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏఈ కేతావత్ కలిసి హరి సింగ్

**కూకట్పల్లి, నేటిధాత్రి:** మియాపూర్ మయూరినగర్ పరిధి లోని 33/ 11పరిధిలో శనివారం రోజు ఉదయం 11 గంటలకు నంద మూరినగర్,11 కేవి ఫీడర్ మరమ్మ తులకారణంగా నందమూరినగర్ హైదర్నగర్లలో విద్యుత్ కోతలు ఉ ం టాయని ఏఈ తెలియజేశారు. 11 కెవి హెచ్ఎంటి హిల్స్, కెపిహెచ్బి సబ్ స్టేషన్ నుండి 3 గంటల వరకు 11 కెవి ఫీడర్ మరమత్తుల కార ణంగా బృందావన్ కాలనీలలో విద్యుత్ కోతలు విధించనున్నట్లు మియాపూర్ మయూరినగర్ ఏఈ కేతావత్ హరిసింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అసౌకార్యానికి ఆయా ఏరియాలలోని వినియోగదా రులు విద్యుత్ కోతలు విధించబడు తున్న వివిధ బస్తీలు,అ పార్ట్మెంట్లు కాలనీవాసులు తమకు సహకరించా లని ఈ సందర్భంగా మియాపూర్ మయూరినగర్ఏఈ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 30 వ వార్డులలో నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టబదుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీర్మారు మల్లన్న గెలిపించా లని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాష్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవ్ క్యాతరాజ్ సాంబమూర్తి ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టబద్రులను కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కొన్ని నెలలకే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంది అవునా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవ్ క్యాతరాజు సాంబమూర్తి జిల్లా కోశాధికారి వెన్నపురెడ్డి మహేష్ రెడ్డి డివిజన్ కమిటీ అధ్యక్షుడు చీర్ల రాజేష్ రెడ్డి ఐ ఎన్ టి యు నాయకులు బొడ్డు అశోక్ తదితరులు పాల్గొన్నారు

## మిని స్టేడియం నిర్మాణం జరిగేనా..?



- నిధులు మంజరై 8 సంవత్సరాలు గడుస్తున్నది
- దిలిలిపట్టుకున్న కాంట్రాక్టర్ లేడాయే.
- పట్టించుకున్న నాధుడే లేడాయే
- గుట్టను కొండరాలను ఎంపిక చేయడమే దీనికి కారణమా?
- 60 లక్షల చదును చేయడానికి ఉపయోగిస్తే జరిగింది నాస్తి, ..
- క్రీడా అధికారులు సిద్ధంగా ఉన్న అధికారపరంగా ఆసరా ఏది?

**రామాయంపేట (మెదక్), నేటిధాత్రి:** పేటలో క్రీడలు జాతీయ స్థాయికి ఎదిగేది ఎప్పుడు? రామాయంపేట ప్రాంతము పట్టణము జాతీయ రహదారి ఆనుకొని ఉండగా వ్యాపార పరంగా రాజకీయపరంగా అభివృద్ధి దశలో కొనసాగుతున్న రాజకీయ నాయకుల అలసత్వం స్వార్థపరమైన రాజకీయపరంగా ఇప్పటికీ వెనుకబడి పేరు ప్రతిష్టలకు నోచుకోకపోవడానికి మరో కారణం రాజకీయాలను తమ అభివృద్ధికి వాడుకుంటూ యువకులను సైన్యాలుగా తయారు చేసుకోవడం కనీసం మానసికంగా శరీరకంగా ఎదగడానికి సహాయ సహకారాలు అందించడంలో విఫలమవుతున్నారు గతంలో 10వ తరగతి తర్వాత ఇక్కడ ఎస్.ఎస్.ఎల్.సి నేటి డిగ్రీకి సమాంతరంగా పాఠశాలలు నడిచాయి అందులో భాగంగానే నేటి కళాశాల మైదానం అనేక క్రీడలకు నాటి విద్యార్థుల క్రీడా విన్యాసాలకు రామాయంపేట మైదానం వేదిక అయింది కనీసం 50 సంవత్సరాల క్రితం మైదానంలో ఫుట్బాల్ హాకీ బాస్కెట్బాల్ మైదానాలు ఉండేవి ఫుట్బాల్ జిల్లా స్థాయిలో రామాయంపేట క్రీడాకారులు ప్రతిభ చూపడమే కాకుండా నిత్యం ప్రాక్టీస్ జరిగేది మెదక్ వెస్లీ మైదానంలో జరిగే పోటీలలో రామాయంపేట ఎంతో ప్రతిభ పాటవాలను ప్రదర్శించిన నిదర్శనాలు ఎన్నో ఉన్నాయి 1979 80 దర్శకంలో క్రీడాకారులు రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి వరకు అనేక క్రీడల్లో తమ ప్రతిభను చాటిన దర్శనాలు ఉన్నాయి కానీ రాజకీయాల స్వార్థ ప్రయోజనాల కోసం ఉన్న మైదానంలో జూనియర్ కళాశాల ఫుట్బాల్ హకి మైదానాలలో యువజన సంఘాలు అడ్డుపడిన అప్పటి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బలవంతంగా నేటి పోలీస్ స్టేషన్ క్వాటర్స్ నిర్మించడం జరిగింది ఆరెకరాల మైదానం మూడు ఎకరాలకు చేరుకోవడం క్రీడలకు ఎలాంటి ఆసరా లేకపోవడంతో లేకపోవడం వల్ల క్రీడాకారులు ప్రైవేట్ పరంగానే నామమాత్రంగా క్రీడలు నిర్వహించుకుంటున్నారు ఎనిమిది సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ ప్రభుత్వంలో రామాయంపేటకు రెండు కోట్ల 62 లక్షల వ్యయంతో మినీ స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేపట్టే అప్పటి ఆర్థిక మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేయడం జరిగింది. అది ఒక కొండ ప్రాంతం మరియు ఎట్టైనా సమాంతరంగా లేని ప్రాంతాన్ని ఎన్నికలు చేయడం విచారకరం బైపాస్ కు ఆవలి వైపున ఈ ప్రాంతాన్ని చేయడానికి కారణాలేమిటో తెలియ రాలేదు కానీ బైపాస్ కి ఈవలి వైపున అసైన్డ్ భూములు సమాంతరంగా అనుకూలంగా ఉన్న కొండ ప్రాంతాన్ని మాత్రమే ఎంపిక చేసి దాని నిర్మాణానికి చదును చేయడానికి పని కూడా మొదలుపెట్టారు కానీ ఆ కాంట్రాక్టర్ 60 లక్షలు ఖర్చుపెట్టి మట్టిని గుట్టను తొవ్వడం ఎంతకు పని కాకపోవడంతో వదిలేసి వెళ్లిపోయాడు ఇప్పుడు కూడా ఆ భూమి గుట్టలు కొండలు రాళ్లతో ఎప్పటికీ కూడా చరిత్రలో నిర్మాణానికి అనుకూలం అయ్యే పరిస్థితిలో లేనట్టే కనిపిస్తున్నది ఇంత కష్టతరంగా నిర్మించడానికి కారణాలు ఏమైనా ఇప్పటికైనా అధికారులు నాయకులు ఆ ప్రాంతాన్ని వదిలి ఈవలి వైపునున్న అసెంబ్ భూములలో మినీ స్టేడియం పనులు నిర్వహిస్తే నిర్మాణం చేపడితే తక్కువ ఖర్చులోనే మిని స్టేడియంనిర్మాణం జరుగుతుందని ఆయన క్రీడపండితులు క్రీడా సంఘాలు క్రీడాకారులు కోరుతున్నారు డబ్బులు మంజూరై సిద్ధంగా ఉన్న క్రీడ అధికారులు కూడా అనుకూలంగా ఉన్న దీనిని నిర్మాణం చేపట్టడానికి ఎందుకు ముందుకు రావడం లేదు ఇప్పటికైనా ప్రభుత్వం మారింది యువ ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావు దృష్టికి స్థానిక అధికార పార్టీ నాయకులు తీసుకువెళ్లి మినీ స్టేడియం నిర్మాణం చేస్తే మండలంలోని పట్టణంలోని క్రీడాకారులు నిత్యసాధనతో క్రీడా శిక్షకుల తర్ఫీదుతో జాతీయ అంతర్జాతీయ స్థాయికి వెళ్లే ఆస్కారం ఉంటుంది కావున అధికార నాయకులు అధికారులు స్టేడియం అని నిర్మాణానికి ముందుకు రావాలని క్రీడా సంఘాలు క్రీడాకారులు క్రీడ ప్రేమికులు తల్లిదండ్రులు విద్యార్థులు విభజన సంఘాలు కోరుతున్నాయి

## రేగొండలో కరెంటు సబ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** కొత్తపల్లిగోరి రేగొండ మండలాలు విద్యుత్ అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా పనిచేస్తే ఊరు కునేది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం విద్యుత్ అందిస్తుందని, విద్యుత్ అధికారులు కారణాలు లేకుండా గంటల కొద్ది కరెంట్ కట్ చేయడంపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు కొత్తపల్లిగోరి, రేగొండ మండల కేంద్రాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్లను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి విజిట్ చేశారు. అనంతరం సబ్ స్టేషన్లో ఉన్న లాగ్ బుక్స్ ను తనిఖీ చేయగా, రేగొండ సబ్ స్టేషన్ లో లాక్ బుక్ లో మే 22వ తేదీ రోజున వైట్నర్ పెట్టి దిద్దినట్లు ఉండగా, ఎందుకిలా చేశారని ఏఈ, ఆపరేటర్లను అడగ్గా వారు సరైన సమాధానం చెప్పలేదు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మీడియాతో మాట్లాడుతూ... విద్యుత్ అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా పనిచేస్తే ఊరుకునేది లేదన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిరంతర విద్యుత్ ను అందిస్తుంటే గ్రామాలకు సమాచారంలేకుండా గంటల తరబడి విద్యుత్ నిలుపుదల ఏంటని ఏఈ కనకయ్య ను ఎమ్మెల్యే ప్రశ్నించగా, తనకు తెలియదని సమాధానమిచ్చారు. దీంతో, ఏ ఈ పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనరావుపేట ఫీడర్లో సుమారు 11 గంటల పాటు కరెంట్ సరఫరా నిలుపుదల చేయడంతో లైన్ మెన్, ఆపరేటర్ పై ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. విద్యుత్ అధికారులు తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని అన్నారు. సరిగా పని చేయని అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ జన్మదిన వేడుకలు



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ జన్మ దిన వేడుకలు శుక్రవారం జడ్చర్ల కేంద్రంలోని అనిల్ కుమార్ స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అభిమానులతో కలిసి కట్ చేశారు. ఉదయం వేద పండితులు ఆయుష్య హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి అనిల్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ కోళ్ల కృష్ణయ్య, కిష్టారం సింగిదాసు శ్రీనివాసులు, ఎస్ మహేష్, పి సుధాకర్,కార్యకర్తలు, నాయకులు నివాసానికి భారీగా తరలివచ్చి, వివిధ పార్టీల నేతలు పార్టీలకు అతీతంగామాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## గాయాలైన తునికాకు కార్మికులకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలి



**గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి:** తునికాకు సేకరణలో భాగంగా గురువారం చీమల గూడెం గ్రామస్తులు తునికాకు సేకరించి వస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడి పదిమంది కి గాయాలయ్యాయని వారికి ప్రభుత్వం, గుత్తేదారులు మెరుగైన వైద్యం అందించాలని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ మండల నాయకులు పాయం ఎల్లన్న, ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) మోకాళ్ళ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తునికాకు సేకరణ సందర్భంగా ట్రాక్టర్ బోల్తా పడి గాయాలు పాలై న తునికాకు కార్మికులకు గుత్తేదారులు, ప్రభుత్వం మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని కోరారు. మునుపటి రోజుల్లో కూడా చీమల గూడెం గ్రామంలో తునికాకు సేకరణ సందర్భంలో అడవి జంతువులైన ఎలుగుబంట్లు, తదితర జంతువుల దాడికి అనేక మంది గురయ్యారని వారికి ప్రాథమిక వైద్యం తప్ప ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ఇప్పటివరకు ప్రకటించలేదని తునికి ఆకు సేకరణకు వెళ్లి గాయాలు పాలైన తునికకు కార్మికులకు ఒక్కొక్కరికిప్రభుత్వం లక్ష రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

## నిరుద్యోగుల పక్షాన ఎమ్మెల్సీగా రాకేష్ రెడ్డిని గెలిపించుకుందాం



- డోర్నకల్ నియోజకవం నుండి భారీ మెజారిటీ ఇద్దం.
- మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్.
- కొట్లాడు తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రజలు మోసపోయారు
- కాంగ్రెస్ మాయ హామీలతో రైతుల హరిగోశ
- మండలి లో మన తరుపు ప్రశ్నించే గొంతు మన రాకేష్ రెడ్డి
- మాజీ మంత్రి,సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్ రావు.

**మరిపెడ, నేటిధాత్రి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం లో ని మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లా పట్టా భద్రుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ ఆరు నెలల కాంగ్రెస్ పార్టీని చూసి..వద్దురా నాయన కాంగ్రెస్ పాలన అంటున్న తెలంగాణ ప్రజలు అంటున్నారు అని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఒడ్లు కొనే చెతకావడం లేదు, కళ్యాణ లక్ష్మి దిక్కు లేదు,కాంగ్రెస్ వచ్చింది, దొంగ రాత్రి కరెంట్ వస్తుంది.కే సి ఆర్ ఉన్నన్ని రోజులు నీళ్ళు బండు పెట్టు అనే రోజులు నుండి అయిదు నెలల్లో కాంగ్రెస్ పాలనలో ప్రజలు నీళ్ళు కావాలి అనే రోజులు వచ్చాయి అన్నారు, కాంగ్రెస్ పుణ్యమా అని బండ్ పేపర్ ఇజ్జాతీ పోతుంది అన్నారు, 2500 మహిళలకు రాకపాయే..బోనస్ అంతా బోగస్ అయ్యింది అన్నారు,రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్య,ఉద్యోగులను మోసం చేస్తుంది నిరుద్యోగ భృతి జాడే లేదు అన్నారు, రేవంత్ ప్రభుత్వం లో ఆయితే తిట్లు..లేక పోతే ఓట్లు అన్నారు, ప్రజల కు ఇచ్చిన హామీలు నెరవృష్టే రాజీనామా చేస్తా..అని సవాల్ విసిరితే తొకముడిచిన ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం అన్నారు, నిరుద్యోగ భృతి ఎగ్గోడితే ప్రశ్నించే గొంతు ఎక్కడ పోయింది అన్నారు,జిల్లాల ,మండలాలు తీస్తా అని రేవంత్ మాట్లాడుతుండూ..మహబూబాబాద్ జిల్లా వచ్చింది కాబట్టే అన్ని సౌకర్యాలు వచ్చాయి అన్నారు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ని గెలిపిస్తే ప్రభుత్వాన్ని ప్రశ్నించి మన కోర్కెలు నెరవేరేలా చేస్తాం అన్నారు, గిరిజన మహబూబాబాద్ జిల్లాలో ఉన్న ఎస్ టీ లకు రిజర్వేషన్ ను పోగొట్టే కుట్ర చేస్తున్నారు,మనం మేల్కొనక పోతే 10శాతం రిజర్వేషన్ పోగొట్టే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు, తెలంగాణ సమాజం తరుపున కొట్లాడే భాధ్యత మాది.. ప్రశ్నించే గొంతు ను గెలిపించండి,రేవంత్ ప్రభుత్వం ఒక్క నోటిఫికషన్ ఇవ్వలేదు..30 వేల ఉద్యోగాలు ఇచ్చామని అబ్దలు చెప్తున్నారు అన్నారు,పదేండ్ల బిజెపి పాలనలో ప్రజలకు అన్ని కష్టాలే..ఆడాని అంబానీ లు మాత్రం ప్రపంచ కుబేరులు అయ్యింద్రు అన్నారు, దేవుడు అందరి వాడు..ఆయన మీద కూడా బిజెపి వాళ్ళు రాజకీయం చేస్తుంద్రు, తెలంగాణ సమాజం తో బీ ఆర్ ఎస్ కి పేగు బంధం అన్నారు,మానుకోటలో ఆంధ్ర పాలకుల అరాచకాలకు ఎదురుగా నిలబడ్డది మనం మన బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,బోధ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, హుజూరబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ కుమారి బిందు, మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నవీన్ రావు, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, మరిపెడ మున్సిపల్ చైర్మన్ సిందూర, మరిపెడ ఎంపిపి అరుణ రాంబాబు,జెడ్పిటిసి శారద రవీందర్, మాజీ ఎంపీపీ గద్దం వెంకన్న,ఒడిసిన్ ఎస్ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంపల్లి రవి గౌడ్, డోర్నకల్ నియోజకవర్గ%శీ% లో ని ఏడు మండల ల పట్టా భద్రులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన బీజేపీ నాయకుడు



**వనపర్తి, నేటిదాత్రి :**
వనపర్తి మండలం అచ్యుతాపురం గ్రామంలో పెనిమిల్ల నాగమ్మ మరణించారు .ఈవిషయం తెలుసుకున్న గ్రామ బిజెపి సీనియర్ నాయకుడు బి గాందీ డి . నరేందర్ గౌడ్ ఆమె కుటుంబాన్ని పరామర్శించి 5000వెల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు . పరామర్శించిన వారిలో బిజెపి నాయకులు దాది కొండన్న గుజ్జుల రమేష్ రామస్వామి కృష్ణ బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత



**రామాయంపేట (మెదక్), నేటిధాత్రి :**
రామాయంపేట మండలం వెంకటాపూర్ (ఆర్) గ్రామానికి చెందిన కోమ్మగళ్ళ సత్తమ్మ – ప్రభాకర్ దంపతుల కూతురు వసంత వివాహం శుక్రవారం గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహానికి ఆర్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు వేంకు గారి రాజిరెడ్డి పుస్తె మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద వధువు వివాహాలకు పుస్తేమట్టేలు అందజేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పెళ్లికూతురు తల్లిదండ్రులు వెంకు గారి రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జల రామచంద్ర రెడ్డి , సిద్ధ రాములు, మాజీ ఎంపిటిసి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లో మెరిసిన తెల్ల బంగారం

**జమ్మికుంట (టౌన్), నేటిధాత్రి :**
క్వింటాల్ గరిష్టంగా 7550 రూపాయలు పలికింది. ప్రభుత్వ మద్దతు ధర 7020 ఉండగా ప్రవేట్ వ్యాపారులు 30 రూపాయలు మాత్రమే ఎక్కువ ధర చెల్లించి ఖరీదు చేశారు. ఫిబ్రవరి లో మద్దతు ధర కన్నా ధర ఎక్కువ పలకడంతో సిసిఐ తమ కొనుగోలు నిలిపివేసింది. ఆ రోజు నుండి ప్రైవేటు వ్యాపా రులు వేలం ద్వారా పత్తిని కొనుగోలు చేస్తున్నారు కొద్ది రోజులుగా చాలా తక్కువ పరిమాణంలో రైతులు తమ పత్తిని మార్కెట్ కి తెస్తున్నారు. పత్తి ధర తక్కువ ఉన్న సమయంలో కేవలం 100 క్వింటాళ్ల లోపు తమ ఉత్పత్తులను మార్కెట్కు తేవడం జరిగింది. ప్రస్తుతం ధరలు కొంచెం ఆశాజనకంగా ఉండడంతో మరియు వానాకాలం పెట్టుబడుల కోసం రైతులు తమ ఇండ్లలో నిలువ చేసుకున్న పత్తిని విక్రయించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. గరిష్ట పత్తి ధర 7550 కానిస్టే ధర 6700 ఉంది శనివారం ఆదివారం బంద్ ఉంటుంది సోమవారం రోజు కొనుగోలు ప్రారంభిస్తారు.

## మృతుడి కుటుంబానికి గ్రామస్తుల చేయూత

**చందుర్తి, నేటిధాత్రి:**
చందుర్తి మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన బంటు ఆనందం గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా అతడి కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచారు. మృతుడిది నిరుపేద కుటుంబం, ఇద్దరు చిన్నపిల్లలు ఉండడంతో చలించిపోయిన గ్రామస్తులు 18500 రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం ఆ కుటుంబానికి అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్నవారికి అనునిత్యం అండగా నిలిచే వివేకానంద సేవా సమితి సభ్యులు రెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

**ఎన్నారైల చేయూత..**



ఉపాధి నిమిత్తం సౌదీ వెళ్లిన పొలాస అంజయ్య,పొలాస శంకర్ లు బంటు ఆనందం మృతి గురించి తెలుసుకొని 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన వారికి దాతలు సహకారం అందజేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మందాల అబ్రహం, గొర్రె నందు, మాదం బాబు, పాటి సుధాకర్, లోకోజు సతీష్, కొడగంటి గంగాధర్, పొలాస సంతోష్, మాదాడి కరుణాకర్ రావు, గొంటి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలోని చోక్కంపేట్ గ్రామపంచాయతీకి చెందిన మంచాల లక్ష్మయ్య(74) అనే వృద్ధుడు అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చింపోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని అభిమన్యు యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్స్ మంచాల నర్సింహులు, బత్తుల యాదయ్య గౌడ్, బోయ రాజు, అభిమన్యు యువసేన నాయకులు మంచాల మల్లేష్, శాంతయ్య, మంచాల రాజు, నత్తి శంకర్, శేఖర్, సురేష్, శ్రీకాంత్, నర్సింహ, రాంచంద్రయ్య, శంకరయ్య, లక్ష్మయ్య మరియు గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వర్ రెడ్డి చేసిన తప్పుడు వ్యాఖ్యలపై ఓబిసి చైర్మన్ ఫైర్

**నేటిధాత్రి,. హుజూర్ నగర్ :** యుద్ధ వీరుడు, అభివృద్ధి ప్రధాత కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన తప్పుడు వ్యాఖ్యలు వెంటనే వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని సూర్యాపేట జిల్లా ఓబిసి డిపార్ట్మెంట్ చైర్మన్ శెట్టి రామచంద్రరావు డిమాండ్ చేసారు. శుక్రవారం అయన మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి నిజాయితీ పరుడు, మరియు దేశ రక్షణ కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శత్రువులతో పోరాడిన అయనపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే క్షమించబోము అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ఉత్తమ్ కుమార్ రెడ్డిపై చేసిన ఇలాంటి వ్యాఖ్యలను తెలంగాణ ప్రజలు నమ్మబోరని అయన అభిప్రాయపడ్డారు.



## మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

➤రాగుల రాములుకు సంబంధించిన బాధితులు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయాలి. ➤ సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి.

**సిరిసిల్ల, (నేటిధాత్రి):**
అవసరానికి డబ్బులు ఇచ్చి ఇంటిని రిజిస్ట్రేషన్ చేసుకొని, అదే ఇంటిని బ్యాంకులో పెట్టి 20 లక్షల రూపాయల రుణం తీసుకొని,ఇచ్చిన డబ్బులు కట్టిన తర్వాత ఇంటిని రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేసిన రాగుల రాములు పై సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్టు డిఎస్పీ తెలిపారు.
ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ...సిరిసిల్ల పట్టణ పరిధిలోని సంజీవయ్య నగర్ కి చెందిన రాకం పెద్ద బాబు అనే వ్యక్తి తన అవసరం నిమిత్తం సిరిసిల్ల పట్టణానికి చెందిన రాగుల రాములు అనే వ్యక్తిని 3,00,000/– లక్షల రూపాయలు అడుగగా, రాగుల రాములు తన పేరు మీద రాకం పెద్ద బాబు ఇంటిని రిజిస్ట్రేషన్ చేపిస్తేనే డబ్బులు ఇస్తానని చెప్పగా అందుకు ఒప్పుకొని రాగుల రాములు పేరు మీద పెద్ద బాబు ఇంటిని 2017 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేపించి 3,00,000 లక్షల రూపాయలు తీసుకొన్న తర్వాత అట్టి ఇంటిని రాగుల రాములు యాక్సిస్ బ్యాంకు నందు అట్టి ఇంటి పేపర్స్ పెట్టి 20 లక్షల రూపాయలు తీసుకున్నాడని రాకం పెద్ద బాబు తెలిసి రాగుల రాములును అడుగగా ఏమి చేసుకుంటావో చేసుకోమని, ఇచ్చిన డబ్బులకి మిత్తీ కట్టమనగా పెద్ద బాబు మిత్తి కట్టిన తర్వాత 47 రోజులకు ఇంటిని పెద్ద బాబు పేరు మీద రిజిస్ట్రేషన్ చేపిస్తానని చెప్పి కాలం గడుపుతూ ఇంటిని రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేసినాడని రాకం పెద్ద బాబు



పిర్యాదు మేరకు రాగుల రాములు పై సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో చిటింగ్ కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ తెలిపారు. రాగులు రాములుకి సంబంధించిన బాధితులు ఎవరైనా ఉంటే సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయవలసిందిగా డిఎస్పీ తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించండి

**సీపీఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్**

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లి పట్టణంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నీ గెలిపించాలని కోరారు. సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తీన్మార్ మల్లన్న కు వుంటుందని అన్నారు. తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని,



మీడియా రంగంలో కూడా తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారని అన్నారు. నిరంతరం ప్రజల సమస్యల పైన మాట్లాడే కొట్లాడే వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. పట్టభద్రులందరూ తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలియజేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలు రెండు నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. నిరుద్యోగం పోవాలంటే కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలియజేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామ్ చందర్, కోరిమి సుగుణ, నేరెళ్ల జోసెఫ్,పీక రవికాంత్, దొంగల సురేష్, బౌత్ కమలాకర్, సుమలత, సుజాత, వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో ఆంజనేయ స్వామి మాల దారులకు బిక్ష

**ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ దంపతులు**

**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండలం బుద్ధారం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణరావు వారి సతీమణి మండల జడ్పిటిసి గండ్ర పద్మ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆంజనేయ స్వామి మాలధారకులకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా దంపతులు స్వాములకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐయిత ప్రకాష్ రెడ్డి ఆర్ ఎన్ ఆర్ ట్రస్ట్



చైర్మన్ రామ్ నర్సింహారెడ్డి మండల నాయకులు యూత్ నాయకులు తదితరులున్నారు.

## ప్రేమేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్**

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
సుభాష్ కాలనీలో పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సి ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని దొంగల రాజేందర్ అన్నారు ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ మహాశయులు కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు గతంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు అధికారం ఇస్తే పార్టీలు మారి ఓటర్ మహాశయుల నిర్ణయాన్ని గౌరవించలేదని ఆగ్రహంతో ఉన్నారని అన్నారు బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారని అందుకే ఆ పార్టీలను ప్రజల అసహ్యించుకుంటున్నారని అన్నారు ఆ పార్టీలకు అధికారమే ముఖ్యం కానీ ప్రజల మనోభావాలు



అవసరం లేదని అన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీతో గెలిచి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పటు చేయడం జరుగుతుందని అన్నారు కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు కనుమరుగు కాక తప్పదని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆవుల సంతోష్ తాండ్ర హరీష్ సి హెచ్ అర్జున్ జగజంపుల రమేష్ సిల్వర్ కార్తిక్ రాచకట్ల సందీప యాంశని సతీష్ రవి శివ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీవో రమాదేవి

**రామయంపేట (మెదక్), నేటిధాత్రి :**
మెదక్ జిల్లా రామాయంపేట తహసిల్దార్ కార్యాలయాన్ని మెదక్ ఆర్డీవో రమాదేవి శుక్రవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మండల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అదేవిధంగా ప్రజావాణి దరఖాస్తుల విషయం ధరణి ధాన్యం కొనుగోలు కేంద్రాల సమస్యలపై గడువు లోపల సమస్యలను పరిష్కరించాలని ఆమె సిబ్బందికి సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి వాటిపై సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని రామా



యంపేట తహసిల్దార్ రజినీ కుమారి తెలిపారు.

## బీసీ వనపర్తి మాజీ ఎమ్మెల్యే జయరాములు 39వ వర్ధంతి



**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి పట్టణ ములోమరి కుంట పాలకేంద్రం ముందు ఉన్న ఆయన సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఐక్యవేదిక నాయకులు. వనపర్తి బి సి ఎమ్మెల్యే దివంగత జయ రాములు కుటుంబ సభ్యులు. ఫంక్షన్ హాల్ లో జయరాములు వర్ధంతి సభను , బీసీ సదస్సును అఖిల పక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ నిర్వహించారు జయరాములు ఆశయాలతో వారి అడుగుజాడల్లో నడుస్తూ బీసీలకు చట్టసభల్లో గాని స్థానిక సంస్థల్లో వాటాలు పెంచాలని వక్తలందరూ ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో జయరాములు కుటుంబ సభ్యులతో పాటు తెలుగుదేశం కొత్త గొల్ల శంకర్ సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, ముఖ్య వక్తగా వచ్చిన ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, స్వారో రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, హైకోర్టు అడ్వకేట్ ప్రతాప్, లెక్చరర్స్ ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, రాజారాం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సతీష్ యాదవ్‌ను సభలో సన్మానించారు.

## ఓసి త్రీ నుండి వస్తున్న వరదకు రైతుల పొలాలు నీలమట్టం

**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండలంలో ధర్మారావుపేట శివారులోని బసవరాజు పల్లి ఓసి త్రీ నుండి నీరు రావడంతో రైతులకు చెందిన పొలాలు మొత్తం 150 ఎకరం నీట మునగడం వల్ల ఊర చెరువు లో పడి నీరు గండిపడడంతో రైతు లా పొలాలలో నుండి పోవడంతో రేపో మాపో కోతకు వచ్చిన పొలాలు చూద్దామని సరికి ఇప్పటికే అకాల వర్షాలతో వరి కోతలు కోయకుండా రైతులు ఆందోళన చెందుతున్నారు చేసిన పెట్టుబడి వస్తుందో రా దో అని బోరున వెల్లవిస్తున్నారు ఓసి త్రీ నుండి వస్తున్న నీరు చేతి కందిన పంట రాకపోవడంతో



స్థానిక ఎమ్మెల్యేకి విన్నవించగా ఓసి త్రీ నీరు రావడం వల్ల ఊరే చెరువు మత్తడిని తొలగించి మోరంచ వాగుకు నీరు తరలించడం జరిగింది. సత్యనారాయణ రావు ఐబి డిఈ ఏఈ లకు రైతులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## విత్తనాల కొనుగోలు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**మండల రైతులకు ఏవో సూచన.**

**మహా ముత్తారం, నేటిధాత్రి :**
మండలంలోని రైతులు విత్తనాల కొనుగోలు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ఏవో సూచనలు చేశారు లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని గ్రామాల్లో తక్కువ ధరకు లేదా ఎక్కువ ధరకు లైసెన్స్ లేకుండా అమ్మిన లేబుల్ లేని ప్యాకెట్స్ లో సంచుల్లో లేదా లూస్ విత్తనాలు అమ్మిన వారి నుండి ఎట్టి పరిస్థితులను కొనుగోలు చేయకూడదని తెలియజేశారు . అనుమతి లేనివిత్తనాలు అమ్మిన వారి వివరాలు వ్యవసాయ శాఖ వారికి తెలియజేయాలని సూచించారు. కొనుగోలు చేసిన విత్తనాలు విత్తన కంపెనీ రకం బ్యాచ్ నెంబర్ లా ట్ నెంబర్ ,ధరతో వివరాలు కలిగి ఉన్న రసీదు తీసుకోవాలని మరియు విత్తనాల ప్యాకెట్ మీద తయారుతేది గడువు తేదీ జి ఈ ఎ సి నెంబర్లనిసరిచూసుకోవాలని సరిచూసుకొని కొనుగోలు



చేయాలని తెలియజేశారు మరియు కవరు పంట కాలంపూర్తి అయ్యేవరకు భద్రపరచుకోవాలని తెలియజేశారు బిజీ1 బిజీ టు పత్తి విత్తనాలు మాత్రమే సాగు చేయాలని బీజీ3పత్తి విత్తనాలు సాగుకు అనుమతి లేదని కావున ఎవరు సాగు చేయవద్దని బిజీ 3 పత్తి విత్తనాలు అమ్మిన మరియు కొన్న వారు శిక్షార్హులు అని తెలియజేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహ సమావేశం

**భద్రాచలం, నేటిధాత్రి :**
ఈ యొక్క కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు వారిని ఉద్దేశించి లంక అబ్బులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్న కి యొక్క ఓటు వేసే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరినారు ఈ యొక్క కార్యక్రమానికి నాయకులు కుంజ శ్రీనివాసరావు తెల్లం హరికృష్ణ దర్శి సాంబశివరావు కిసాన్ కేతు ఉపాధ్యక్షులు జిల్లా మట్ట శివాజీ సర్వం వీరరాజు అన్నం నారాయణమూర్తి బజ్జీల శ్రీను జిల్లా శేఖర్ తోట మల్ల సంగీత



రావు ఎలక వెంకటరమణారెడ్డి సేవాదళ్ డివిజన్ రాఘవ రాజు లంక శివ ఎన్ ఎస్ యు ఐ కనితి సమ్మయ్య మున్నా జిలకరి వెంకటేశ్వరరావు వెంకయ్య చౌదరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశాలకు నేటితో
## ముగియనున్న గడువు



**గొల్లపల్లి, నేటిధాత్రి:**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్స్ లో 2024 -25 విద్యా సంవత్సరానికి గాను ఆన్లైన్లో దరఖాస్తు గడువు నేటితో ముగియనుంది. ఈనెల 10 నుంచి 25 వరకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ వెలువడింది. పదో తరగతిలో సాధించిన జి పి ఏ ఆధారంగా మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కాలేజీలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ, ఎం ఈ సి గ్రూపులలో 40 చొప్పున సీట్లు ఉన్నాయని, ఆసక్తిగల విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని, అమ్మాయిలకు హాస్టల్ వసతి సౌకర్యం కలదు. ఎంపీసీ, బైపిసి విద్యార్థులకు ఎంసెట్, నీట్, ఐఐటి, జేఈఈ కోచింగ్ సి ఈ సి, ఎం ఇ సి విద్యార్థులకు సి ఎ, సి పి టి, టాలీ, అకౌంటింగ్ పైన కోచింగ్ ఇవ్వబడును. ఉచిత టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్, స్కాలర్షిప్ సౌకర్యం కలదు. ఈ సదవకాశాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతులకు వానాకాలం విత్తనాలపై అవగాహన

**వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్**



**ముత్తారం, నేటిధాత్రి :**
వానాకాలంలో విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై శుక్రవారంపేట గ్రామంలోని రైతులకు మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ రైతులకు అవగాహన సూచనలు తెలిపారు. శ్రీకాంత్ మాట్లాడుతూ రైతుల విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్ తీసుకొని పంటకాలం అయిపోయే వరకు భద్రపరచుకోవాలని అన్నారు.బిల్ పై విత్తన లాట్ నెంబర్,గడువు కాలంలను సరి చేసుకోవాలని అన్నారు.వరి రైతులు తప్పనిసరిగా పచ్చిరొట్ట విత్తనాలైనా జీలుగ వేయాలని తద్వారా భూసారం పెరుగుతుందన్నారు. వరి పంట కోత తర్వాత వారిలో కోయకాలను కాల్చకుండా నీరు వేసి మూడు బస్తాలు ఎస్ఎస్పి వేసినచో వరి కొయ్య కాళ్లు మురిగి భూసారం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ హారిక రైతులు పాల్గొన్నారు.

# మోసపోతే గోస పడతాం

**నల్లగొండ,నేటిధాత్రి:**
మోసపోతే గోస పడుతాం అని చెప్పినం. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోవిచక్షణతో ఓటెయ్యాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడింట్ కేటీఆర్ అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నకిరేకల్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేశాడు. ధాన్యం బోనస్ విషయంలో కూడా మాట తప్పిండని విమర్శించారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అంటూ అన్ని బోగస్ మాటలు మాట్లాడుతున్నాడని సీఎంపై మండిపడ్డారు. ఆరు గ్యారంటీలతో అభూతకల్పనలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇన్ని అబద్దాలు ఆడుతున్న కాంగ్రెస్‌కు ఓటుతో సరైన బుద్ధి చెప్పాలన్నారు. అలాగే విద్యుత్ కూడా సరిగా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఓట్లప్పుడు మాత్రమే రైతుబంధు ఇస్తుండు, మహిళలకు రూ.2,500 ఇస్తా అని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కూడా నిర్లజ్జగా అబద్దాలు ఆడుతున్నారని ఘాటుగా విమర్శించారు. దేవుళ్ల మీద ఓట్లు వేస్తూ రేవంత్ రెడ్డి పూటకో అబద్ధం అడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఉద్యోగాలు ఇచ్చినం అని అబద్దాలు అడుతున్నాడు. 30 వేల ఉద్యోగాలు కేసీఆర్ రిక్రూట్మెంట్ చేస్తే వాటికి కాగితాలు పంచుతూ సీఎం అబద్దాలు అడుతున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గొప్ప విద్యావంతుడు అతనికి ఓటేస్తే ప్రభుత్వంపై కొట్లాడుతాడని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పచ్చి బ్లాక్ మెయిలర్. అతను అబద్దాలు ఆడే వ్యక్తి. 56 క్రిమినల్ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. అమ్మాయిలు పెట్టిన కేసులే పది దాకా ఉన్నాయి. అతను చేసేవి అన్నీ లంగ పనులేనని ఘాటు విమర్శించారు. అతన్ని చట్టసభల్లోకి రానివ్వకుండా బుద్ధి చెప్పాలన్నారు. జీవో 46 ని రద్దు చేసేందుకు మా ప్రభుత్వంలో అన్నీ సిద్ధం చేసినం. దురదృష్టవశాత్తు అప్పటికే ఎన్నికల కోడ్ వచ్చింది. ప్రాసెస్ అంతా నిలిచిపోయింది. ఇప్పుడు ఆ జీవోను రద్దు చేసేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు
# ఈసీ అంగీకారం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
జూన్ 2వ తేదీ. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం. ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సమాయత్తమైంది. అందులోభాగంగా ఆ రోజు పలు కీలక నిర్ణయాలను ఈ సర్కార్ ప్రకటించనుందని తెలుస్తుంది. రాష్ట్ర అధికార గీతంగా జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం విడుదల చేయనుంది
అలాగే ప్రభుత్వ అధికారిక చిహ్నంతోపాటు తెలంగాణ తల్లి రూపాన్ని సైతం ఆవిష్కరించనుంది. అదే విధంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను సైతం ఈ ప్రభుత్వం ఘనంగా సన్మానించనుంది. అందుకోసం జాబితాను ప్రభుత్వం సిద్ధం చేసే పనిలో నిమగ్నమైంది. మరోవైపు రాష్ట్ర అధికారిక దినోత్సవం సందర్భంగా జయ జయ హే తెలంగాణ గీత రచయిత అందెశ్రీతోపాటు ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణితో సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల సమావేశమయ్యారు. రాష్ట్ర గీతం వీనుల విందుగా రూపొందించేందుకు వారికి సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేసినట్లు సమాచారం.
ఇక గత కేసీఆర్ ప్రభుత్వం.. తెలంగాణ రాష్ట్రాన్ని టీఎస్‌గా మారిస్తే.. దానిని టీజీగా రేవంత్ రెడ్డి సర్కార్ తాజాగా సవరించింది. ఇది జూన్ 2వ తేదీ నుంచి అమల్లోకి తీసుకు రానుంది. అదీకాక.. గతేడాది చివరల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సర్కార్ కొలువు తీరింది.
రేవంత్.. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత జరుగుతున్న తొలి ఆవిర్భావ వేడుకలు. ఇందులో రేవంత్ రెడ్డి మార్క్ కనిపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. కోడ్ నేపథ్యంలో వేడుకల కోసం తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థించగా, అందుకు ఈసీ అంగీకారం తెలిపింది.

# ధూమ్‌ధామ్‌గా వేడుకలు చేపట్టాలి

- తెలంగాణ అవతరణ వేడుకలకు ఈసి అనుమతి
- ఘనంగా దశాబ్ది వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు
- అధికారులతో సమీక్షించి సూచనలు చేసిన సీఎస్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతిచ్చింది. జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర అవతరణ వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే రోజు గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించనున్నారు. ఈసీ నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు చేయలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివిధశాఖల అధికారులను ఆదేశించారు. దశాబ్ది వేడుకలు కావడంతో ధూమ్‌ధామ్‌గా చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో తెలంగాణ ఉద్యమకారులను సిఎం రేవంత్ సన్మినించే అవకాశం ఉంది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఈసీ ప్రభుత్వానికి అనుమతి ఇవ్వడంతో, అందుకు తగిన విధంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ నున్నట్లు తెలిపారు. సీఎం ముందుగా గన్ పార్క్‌ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తారని అన్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాలను కేటాయించేటప్పుడు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనుల నిర్వహణ తోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, రోడ్లకు ఇరువైపులా రంగురంగుల జెండాలను అలంకరించాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని అన్నారు.

# కిషన్ రెడ్డి మా బ్రాండ్ అంబాసిడర్



- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరిక జరిగితే సన్మానిస్తా
- ఆయనకూ వాజ్‌పేయ్ లాగా మంచి గుణాలు ఉన్నాయి
- ప్రధాని మోడీ ఎక్కడికెళితే అక్కడి టోపీ పెట్టేస్తున్నారు
- కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్య

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్‌గా కిషన్‌రెడ్డి మారారని పొగడ్తలు కురిపించారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలను సంతోషంగా స్వాగతిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ పాలన బాగుందని కిషన్ రెడ్డి ఒప్పుకున్నందుకు సంతోషమని ప్రశంసించారు. గాంధీభవన్‌లో జగ్గారెడ్డి శుక్రవారం మీడియాతో మాట్లాడారు. కిషన్ రెడ్డికి వ్యవసాయ శాఖపై ఎలాంటి అవగాహన లేదని చెప్పారు. ధాన్యం మద్దతు ధర కేంద్రం నిర్ణయిస్తుందనే కనీస అవగాహన కిషన్ రెడ్డికి లేదన్నారు. 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని కిషన్ రెడ్డి అన్నారన్నారు. ప్రభుత్వ పాలన నచ్చే 25 మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కిషన్ రెడ్డి ఒప్పుకున్నారని చెప్పారు. దివంగత ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్‌పేయ్ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న వ్యక్తి కిషన్ రెడ్డి అని కొనియాడారు. అధికార పార్టీలు మంచి చేస్తే మెచ్చుకునే గుణం వాజ్‌పేయ్ లాగే కిషన్ రెడ్డికి వచ్చిందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టలేరన్నారు. ఎన్ని ప్రయోగాలు చేసిన బీజేపీకి తెలంగాణలో స్థానం లేదన్నారు. మోదీ ఏ రాష్ట్రానికి వెళ్తే ఆ రాష్ట్రం బట్టలు, టోపీలు పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదని జగ్గారెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ కు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారని చెప్పినందుకు కిషన్ రెడ్డి మాటలు స్వాగతిస్తున్నామని.. అదే జరిగితే సన్మానిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్ ఐనట్టున్నారు. ఐదేళ్లు సీఎం రేవంత్.. కాంగ్రెస్ ప్రభుత్వం సేఫ్. ప్రభుత్వాలను పడగొట్టే దాంట్లో బీజేపీ నేతలు ప్రొఫెసర్లు. తెలంగాణలో బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా పడగొట్టే అవకాశం లేదు. బీజేపీ మళ్ళీ కేంద్రంలో అధికారంలోకి రాదని తేలిపోయింది. అందుకే రోజుకో భాషా.. రోజుకో వేషం మారుస్తున్నారు. కిషన్ రెడ్డి చాలా గొప్పవారు. అటల్ బీహార్ వాజ్ పాయ్ దారిలో నడుస్తున్నట్టు కనిపించింది. మంచి పని చేస్తే.. ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రశంసించే గుణం వాజ్‌పాయ్ ది. నిండు పార్లమెంట్ లో ఇందిరాగాంధీని దుర్గమాతతో పోల్చారు. 25 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారు అంటే.. ఐదు నెలల కాంగ్రెస్ పాలన బాగుందని అర్థం. కాంగ్రెస్.. రాష్ట్రంలో మంచి పాలన ఉందని ప్రశంస మాకు మంచిదేనని ఆయన పేర్కొన్నారు. బీజేపీ లో ఉన్న ఐదుగురిలో కూడా కొందరు బయటకు వస్తారని జగ్గారెడ్డి ఆరోపించారు. రంజాన్ రోజు ముస్లిం లు మా ఇంటికి బిర్యానీ పంపించే వాళ్ళు అని మోడీ చెప్పారు. ప్రభుత్వం రాదని భయం పట్టుకుని మాట్లాడుతున్నారు. వేషం మారింది.. బాషా మారింది. వంగి వంగి దండాలు పెడుతున్నారు మోడీ. కేటీఆర్ ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నరు. కేటీఆర్ మాట్లాడినా.. హరీష్ మాట్లాడినా రేవంత్ మీద బురద జల్లడమే. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మీరు కూడా దందా చేశారా..? మీరు చేశారు కాబట్టి.. మేము కూడా చేస్తాం అనుకుని మాట్లాడుతున్నాడు కేటీఆర్. తెలంగాణలో హత్యా రాజకీయాలు లేవు.. ప్రభుత్వం దాన్ని ప్రోత్సహించదు. కేటీఆర్.. జూపల్లి మీద అభాండాలు వేస్తున్నారు. రాజకీయ విలువల గురించి కేటీఆర్ మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంటుందన్నారు.

# "రక్షణ"లేని "సంరక్ష"?




- హాస్పిటల్ నిర్లక్ష్యం? హాస్పిటల్ ఎదుట ఆందోళనకు దిగిన పేషెంట్ బంధువులు
- ట్రీట్మెంట్ పేరుతో లక్షల్లో వసూలు, రోజూ మినిమం ఒక లక్ష, లేదంటే 50వేలు కట్టాల్సిందే అని బాధితుల ఆవేదన
- పేరుకే "ఉత్త"మ సేవ హాస్పిటల్ అవార్డ్, అయితే పైసలుండాలి లేదా ఇన్సూరెన్స్ ఉండాలి అంటున్న జనాలు
- పది రోజులు ట్రీట్మెంట్ తరువాత సీరియస్ అంటూ హైదరాబాద్ వెళ్ళాలని అన్న యాజమాన్యం
- హాస్పిటల్ పైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేసిన బంధువులు
- పోలీసుల జోక్యంతో బాధిత మహిళకు న్యాయం
- ట్రీట్మెంట్ కొరకు హైదరాబాద్ తరలించిన బంధువులు
- "నటరాజ శ్రీ స్వామి" నీకిది న్యాయమా అంటున్న వరంగల్ తూర్పు బాధితులు

నేటిధాత్రి, వరంగల్
వరంగల్ తూర్పు పరిధిలో, వెంకట్రామా జంక్షన్ వద్ద గల సంరక్ష హాస్పిటల్ నందు, ఈనెల 11న వరంగల్ చార్బౌలి ప్రాంతానికి చెందిన వాణి అనే మహిళ మూత్రపిండాల సమస్యతో ఆసుపత్రిలో చేరగా తనకున్న హెల్త్ కార్డు ద్వారా ట్రీట్మెంట్ అందిస్తామని చెప్పి, దాదాపు 13 రోజులుగా ఆసుపత్రిలో ట్రీట్మెంట్ చేస్తూ, హెల్త్ కార్డు ఉన్నందువలన డబ్బులు కట్టాల్సిన అవసరం లేదు, కేవలం మెడికల్ షాప్ వరకు బిల్లులు చెల్లిస్తే చాలు అని హాస్పిటల్ వర్గాలు చెప్పినట్లు రోగి బంధువులు తెలుపుతున్నారు. మూత్రపిండాల సమస్యతో ఆసుపత్రిలో చికిత్స కోసం చేరగా, నేడు పేషెంట్ పరిస్థితి విషమంగా ఉంది అని, హైదరాబాదుకు వెళ్ళండి అంటూ హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యంగా తెలుపగా హాస్పిటల్లోనే ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు. తన భార్య పరిస్థితి ఆవేదన చూసి భర్తకు హాస్పిటల్లోనే స్ట్రోక్ వచ్చినట్లు బంధువులు తెలిపారు. వెంటనే అదే హాస్పిటల్లో అతనికి స్టంట్ వేశారు సదరు డాక్టర్లు మూడు లక్షల రూపాయలు స్టంట్ వేసినందుకు బిల్ అయినట్లు తెలుస్తోంది. ఒకే హాస్పిటల్లో అటు తల్లి, ఇటు తండ్రి ఇద్దరు అడ్మిట్ అయి ఉండటం వల్ల దుంఖం, ఆందోళనతో ఉన్న కుటుంబ సభ్యులకు తమ తల్లి ఆరోగ్యం బాలేదు హైదరాబాద్ తీసుకెళ్లండి అని డాక్టర్లు చెప్పడంతో వారికి అనుమానం వచ్చి ఏమి ట్రీట్మెంట్ చేశారు ఇన్ని రోజులు? ఇప్పుడెందుకు హైదరాబాద్ అంటున్నారు అని గట్టిగా నిలదీశారు. మెడికల్ షాపు బిల్లు మూడు లక్షల రూపాయలు వరకు కడితే చాలు మిగతాది మేము ఇన్సూరెన్స్ కార్డు ద్వారా క్లెయిమ్ చేసుకుంటాం అని ఆసుపత్రి వర్గాలు చెప్పడంతో వెంటనే బంధువులు మిత్రులు హాస్పిటల్ కి చేరుకొని ఆందోళన చేశారు. గడచిన 13 రోజుల నుంచి ఏ ట్రీట్మెంట్ చేశారు ఏమో తెలియదు కానీ, రోగి పరిస్థితి అత్యంత ప్రమాదంలోకి వెళ్లడం గమనించిన కుటుంబ సభ్యులు, వెంటనే ఆసుపత్రి డాక్టర్లను యజమాన్యంను నిలదీయగా వారు ఉస్మానియా ఆసుపత్రి నుండి స్పెషలిస్ట్ డాక్టర్లను సైతం పిలిపించి వైద్యం చేయించాం అని తెలిపిన డాక్టర్లు. అయినా కానీ పేషెంట్ కండీషన్ ఏమాత్రం అదుపులోకి రాకపోవడంతో, ఆసుపత్రి వర్గాలు అప్పటికే హెల్త్ కార్డు ద్వారా బిల్లులు దాదాపు 20 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకోడానికి రెడీ అయినట్లు తెలుస్తోంది. మెడికల్ షాప్ లో మాత్రం మూడు లక్షల బిల్ అయింది అదొక్కటి కడితే సరిపోతుంది. ఆ బిల్లు కట్టి పేషెంట్ కండిషన్ సీరియస్ గా ఉంది కాబట్టి హైదరాబాద్ తీసుకెళ్లండి అని వైద్యులు చెప్పగానే, పేషెంట్ తరపున బంధువులు అసలు ఏంటి? ఏం జరుగుతుంది ఆసుపత్రిలో అని ఆందోళనకు దిగారు. ఆసుపత్రి యజమాన్యంను నిలదీయగా మా చేతిలో ఏమీ లేదు, మీరు ఎలాంటి డబ్బులు కట్టాల్సిన అవసరం లేదు, కేవలం మెడికల్ షాప్ బిల్లులు మూడు లక్షల రూపాయలు చెల్లించి హైదరాబాద్ తీసుకెళ్లండి అని మరో మారు చెప్పడంతో పేషంట్ బంధువులు ఆందోళన ఉధృతం చేయగా, వెంటనే స్థానిక మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ సీఐ రంగప్రవేశం చేసి దాదాపు గంటన్నర అటు బంధువులతో, ఇటు డాక్టర్లతో చర్చించి, జరిగిన సంఘటనపై వివరాలు ఆరా తీసి, జరిగిన తప్పిదాన్ని వైద్యుల నిర్లక్ష్య నిర్లక్ష్యమే కారణమని తెలుసుకొని, వెంటనే వైద్యులను మందలించి పేషంటుకు తగిన న్యాయం చేశారు. పేషెంట్ కి కావాలసిన ట్రీట్మెంట్ మొత్తం ఖర్చులు ఇన్సూరెన్స్ బాధ్యత హాస్పిటల్ యాజమాన్యమే బరించాలి అని పేపర్ రాపించి, పేషెంట్ ను హైదరాబాద్ కు తరలించారు. వెంటనే స్పందించి న్యాయం చేసిన మిల్స్ కాలనీ పోలీస్ సీఐ కి పేషెంట్ బంధువులు, మిత్రులు అభినందనలు తెలిపారు.





### మిల్స్ కాలనీ పోలీసుల చొరవ అభినందనీయం

సంరక్ష ఆసుపత్రిలో జరిగిన సంఘటనపై వెంటనే స్పందించిన మిల్స్ కాలనీ పోలీసు అధికారి, సదరు ఆసుపత్రికి చేరుకుని దాదాపు రెండు గంటలు కూర్చొని విచారణ జరిపి, హాస్పిటల్ నిర్లక్ష్యం పైన సూటిగా నిర్మొహమాటంగా మాట్లాడి, మందలించి, బాధిత మహిళకు న్యాయం చేసిన మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ సీఐ కి పేషెంట్ బంధువులు మిత్రులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

### పేరుకు "ఉత్త"మ సేవ హాస్పిటల్ అవార్డు

సోషల్ మీడియాలో ఒక ఎస్ఎంఎస్ వైరల్ అవుతుంది.
సదరు హాస్పిటల్ కు ఉత్తమ సేవ అవార్డు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని కొందరు ప్రశ్నిస్తున్నారు.
ఈ 2024,15వ ఆగస్టుకి కూడా మళ్ళీ ఇవ్వండి "ఉత్త"మ సేవ అని, నిర్లక్ష్యపు డాక్టర్లు, 40మంది బడా డాక్టర్లు కలిసి, తలో 10లక్షలు వేసి 4కోట్లు పెట్టి హాస్పిటల్ కట్టడం. ఈఎచ్ఎస్, ఇన్సూరెన్స్, ఆరోగ్యశ్రీ పేరుతో అక్రమ బిల్లులు. అన్ని ట్రీట్మెంట్ లు చేయడం, ఆగం చేయడం, బిల్లుల ఆమోదం కోసం రాజకీయ నాయకుల మద్దతు ఉండటం. ఒక్కో డాక్టర్ కి నాలుగేసి హాస్పిటల్ లో పార్టనర్షిప్ ఉండటం. వీళ్లకు ఉత్తమ సేవ అని అవార్డ్ ఇచ్చే బదులు, పేదలకు 20 రూపాయలకే వైద్యం చేసే వాళ్ళు ఉన్నారు వాళ్ళకి ఇవ్వండి అవార్డ్స్ అంటున్నారు కొందరు నెటిజన్లు.

## సోనియాను
# ఏ హోదాలో ఆహ్వానిస్తారు

- కాంగ్రెస్ మయాంలో పరాయి పాలన
- ప్రతిదీ ఢిల్లీ ఆదేశాల మేరకు చేయాల్సిందే
- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

**సూర్యాపేట,నేటిధాత్రి:**
జూన్ 2న సోనియా గాంధీని ఏ హోదాలో రాష్ట్రానికి పిలుస్తారని సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం మళ్లీ పరాయి పాలనలోకి వెళ్లిందని జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో సగం పాలన ఢిల్లీ నుంచి చేయాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఏ పని చేయాలన్న ఢిల్లీలో అనుమతి తీసుకుని చేయాలి. రాష్ట్ర హక్కులు, నదీ జలాలను హరిస్తున్నారని విమర్శించారు. పదేళ్లుగా ఎంతో బాగా పాలన చేశాం. 2014 జూన్ రెండు నుంచి 2023 డిసెంబర్ వరకు తెలంగాణ రాష్టాన్ని తెలంగాణ వాళ్లు పరిపాలించుకున్నారు. మళ్లీ దురదృష్టవశాత్తు పరాయి పాలన వచ్చి ఢిల్లీపై ఆధార పడాల్సిన దురదృష్టం వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కరెంట్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సెల్‌ఫోన్ లైట్లతో హాస్పిటల్స్‌లో ఆపరేషన్లు చేస్తున్న విషయాలు పత్రికల్లో వచ్చాయంటే అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. దాడులు చేసి అక్రమ కేసులు పెట్టినా తెలంగాణ ప్రజలకు పోరాటం కొత్త కాదు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు కేసీఆర్ వైపే చూస్తున్నారని తెలిపారు.

# మోసపోతే గోస పడతాం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌ను గెలిపించండి
- నకిరేకల్ ప్రచారంలో బిఆర్ఎస్ నేత కేటీఆర్

**నల్లగొండ,నేటిధాత్రి:**
మోసపోతే గోస పడుతాం అని చెప్పినం. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోవిచక్షణతో ఓటెయ్యాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడింట్ కేటీఆర్ అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నకిరేకల్‌లో గ్రాడ్యుయేట్ ఓటర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేశాడు. ధాన్యం బోనస్ విషయంలో కూడా మాట తప్పిండని విమర్శించారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ అంటూ అన్ని బోగస్ మాటలు మాట్లాడుతున్నాడని సీఎంపై మండిపడ్డారు. ఆరు గ్యారంటీలతో అభూతకల్పనలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇన్ని అబద్దాలు ఆడుతున్న కాంగ్రెస్‌కు ఓటుతో సరైన బుద్ధి చెప్పాలన్నారు. అలాగే విద్యుత్ కూడా సరిగా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఓట్లప్పుడు మాత్రమే రైతుబంధు ఇస్తుండు, మహిళలకు రూ.2,500 ఇస్తా అని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కూడా నిర్లజ్జగా అబద్దాలు ఆడుతున్నారని ఘాటుగా విమర్శించారు. దేవుళ్ల మీద ఓట్లు వేస్తూ రేవంత్ రెడ్డి పూటకో అబద్ధం అడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఉద్యోగాలు ఇచ్చినం అని అబద్దాలు అడుతున్నాడు. 30 వేల ఉద్యోగాలు కేసీఆర్ రిక్రూట్మెంట్ చేస్తే వాటికి కాగితాలు పంచుతూ సీఎం అబద్దాలు అడుతున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గొప్ప విద్యావంతుడు అతనికి ఓటేస్తే ప్రభుత్వంపై కొట్లాడుతాడని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి పచ్చి బ్లాక్ మెయిలర్. అతను అబద్దాలు ఆడే వ్యక్తి. 56 క్రిమినల్ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. అమ్మాయిలు పెట్టిన కేసులే పది దాకా ఉన్నాయి. అతను చేసేవి అన్నీ లంగ పనులేనని ఘాటు విమర్శించారు. అతన్ని చట్టసభల్లోకి రానివ్వకుండా బుద్ధి చెప్పాలన్నారు. జీవో 46 ని రద్దు చేసేందుకు మా ప్రభుత్వంలో అన్నీ సిద్ధం చేసినం. దురదృష్టవశాత్తు అప్పటికే ఎన్నికల కోడ్ వచ్చింది. ప్రాసెస్ అంతా నిలిచిపోయింది. ఇప్పుడు ఆ జీవోను రద్దు చేసేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# టిమ్స్ ఆస్పత్రులపై విమర్శలా

**హైదరాబాద్,నేటిధాత్రి:**
బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విషంచిమ్మడం బాధాకరం అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జనాభా అవసరాలకు అనుగుణంగా, అత్యాధునిక, నాణ్యమైన వైద్యాన్ని పేద ప్రజలకు అందించేందుకు కేసీఆర్ ఆలోచనతో హైదరాబాద్ నలువైపులా టిమ్స్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా వేగంగా అడుగులు వేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. కానీ 5 నెలలుగా ఆ నిర్మాణాలను, పనుల పర్యవేక్షణను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, లేనిపోని ఆరోపణలు చేస్తున్నది. ఆస్పత్రులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచన పక్కనపెట్టి రాజకీయాలు చేస్తున్నది. టిమ్స్ ఆసుపత్రుల పట్ల కనీస అవగాహన కూడా లేకుండా ఆర్ అండ్ బీ శాఖ మంత్రి మాట్లాడటం దురదృష్టకరమన్నారు. టిమ్స్ ఎల్బీనగర్ ఆస్పత్రి నిర్మాణం జి ప్లస్ 14 అంతస్తులు మాత్రమే అయితే 27 అంతస్తులు అని మాట్లాడడం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కువ అంతస్తులు ఉంటే పేషెంట్లు ఇబ్బంది పడతారని మొసలి కన్నీరు కార్చుతున్న మంత్రికి, ఏప్రిల్ 5, 2022న జైపూర్‌లో నాటి రాజస్థాన్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నిర్మిస్తున్న 24 అంతస్తుల ఆస్పత్రి ఎందుకు కనిపించడం లేదు. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో నిర్మిస్తున్న 22 అంతస్తుల ఆసుపత్రి ఎందుకు కనిపించడం లేదు.? నిజంగా పేద ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, త్వరిత గతిన టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి



తీసుకురావాలి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు పెంచాలి. అంతేగానీ చవకబారు వ్యాఖ్యలు చేసి స్థాయిని మరింత తగ్గించుకోవద్దని సూచిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.







# అమిత్ షాను ప్రధానిని చేయడం కోసమే

## అమిత్ షాకు లైన్ క్లియర్ చేస్తున్న మోదీ

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా.. ప్రధానిగా బాధ్యతలు చేపట్టేందుకు ప్రధాని మోదీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. అమిత్ షాను ప్రధానిని చేయడం కోసం.. ఆ పార్టీలోని సీనియర్ నేతలు శివరాజ్ సింగ్, వసుందర రాజే, ఖతర్ సాహెబ్, డాక్టర్ రమణ్ సింగ్‌లను పక్కన పెట్టారని ఆరోపించారు.
నేడో రేపో యూపీ ప్రస్తుత సీఎం యోగి ఆధిత్యనాథ్‌ను సైతం పక్కన పెడతారన్నారు. అందుకు సంబంధించిన ప్రచారం సైతం ఇప్పటికే ప్రారంభమైందని చెప్పారు. శుక్రవారం న్యూఢిల్లీలో మీడియాకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కేజ్రీవాల్ మాట్లాడారు. 2019లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా కేజ్రీవాల్ గుర్తు చేశారు.
బీజేపీలో 75 ఏళ్లు వచ్చినా.. ఆ వయస్సు దాటిన నాయకులంతా తప్పకుండా రిటైర్ కావాల్సిందేనని అమిత్ షా స్పష్టం చేశారన్నారు. అందులో ఎటువంటి రాజీ లేదని అమిత్ షా చెప్పారన్నారు. కావాలంటే.. నాడు అమిత్ షా చేసిన ఈ వ్యాఖ్యలు.. ఇంటర్నెట్‌లో చెక్ చేసుకోవచ్చునంటూ కేజ్రీవాల్ సూచించారు. అయితే ఆ రూల్ ప్రకారమే బీజేపీలోని సీనియర్లు ఎల్ కె అద్వానీ, మురళీ మనోహర్ జోషి, సుమిత్రా మహాజన్ తదితరులంతా పార్టీ నుంచి తప్పుకున్నారన్నారు. ఇటువంటి నేపథ్యంలో బీజేపీలో ప్రస్తుతమున్న నాయకాగణం సైతం ఆ రూల్ ప్రకారం నడుచుకోవాల్సిందేనని కేజ్రీవాల్ అభిప్రాయపడ్డారు..

# ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా నిబంధనలు పాటించాలి



**డెస్క్, నేటిధాత్రి :**
తాండూర్ మండల కేంద్రంలోని ఐబీ ఏరియాలో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా దుకాణదారులు నిబంధనలు పాటించాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ సూచించారు. శుక్రవారం ఏబీ కేంద్రంలోని దుకాణదారులతో ఆయన సీఐ శ్రీనివాస్ తో కలిసి సమావేశం నిర్వహించారు. రోడ్లపై దుకాణాలు పెట్టరాదని హెచ్చరించారు. దుకాణాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని తెలిపారు.

# పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ డ్రైవింగ్ చేయాలి



**రామగుండం, నేటిధాత్రి :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రైవర్స్‌గా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ డ్రైవింగ్ చేయాలని సీపీ ఎం. శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడుతూ వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి కండిషన్ లో ఉంచుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రజలకు పోలీసులు ఆదర్శంగా ఉండాలని ఆదేశించారు.

# పాలీసెట్ ప్రవేశ పరీక్షకు 871 మంది హాజరు

**డెస్క్, నేటిధాత్రి :**
పాలీసెట్ ప్రవేశ పరీక్ష బెల్లంపల్లిలో ప్రశాంతంగా జరిగింది. 952 మంది విద్యార్థులకు గాను 871 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. 91. 49% మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి తెలిపారు. 543 మంది విద్యార్థులకు గాను 33 మంది గైర్హాజరు కాగా 510 మంది హాజరయ్యారు. 409 మంది విద్యార్థినిలకుగాను 48 మంది గైర్హాజరు కాగా 361 మంది హాజరయ్యారు.

# నకిలీ విత్తనాలు తయారు చేస్తున్న ముఠా గుట్టురట్టు



**ఆదిలాబాద్, నేటిధాత్రి :**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నకిలీ విత్తనాలు తయారు చేస్తున్న ముఠాను పోలీస్, వ్యవసాయ అధికారులు గుట్టురట్టు చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ గోదాంలో సాధారణ పత్తి విత్తనాలను ప్రముఖ కంపెనీల విత్తనాలుగా మారుస్తూ విక్రయించడానికి ప్రయత్నిస్తుండగా పక్క సమాచారంతో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నిర్వాహకుడు సామ అశోక్ రెడ్డిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.



# శుచి లేదు.. శుభ్రత అంత కన్నా లేదు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
పేరుకేమో పెద్ద పెద్ద హెూటళ్లు.. నాణ్యతా ప్రమాణాలు మాత్రం పాటించడం లేదు. కొన్ని హెూటళ్ల తీరు ఇలా ఉంది. హైదరాబాద్‌లో పలు హెూటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టారు. మాదాపూర్‌లో గల రామేశ్వరం కేఫ్‌లో తనిఖీ చేశారు. రామేశ్వరం కేఫ్ అంటే ఫేమస్ హెూటల్. అందులో తనిఖీ చేయగా ఏ మాత్రం శుచి, శుభ్రత కనిపించడం లేదు. పైగా గడువు ముగిసిన పాలు, పెరుగు చూసి అధికారులే ఆశ్చర్య పోయారు.

## రామేశ్వరం కేఫ్..

రామేశ్వరం కేఫ్‌లో పాచిపోయిన ఆహార పదార్థాలను ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. గడువు ముగిసిన 10 కిలోల నందిని పెరుగు గుర్తించారు. 8 లీటర్ల పాల ఎక్స్‌పైరీ డేట్ కూడా ముగిసింది. కిచెన్‌లో సింథటిక్ ఫుడ్ కలర్ కనిపించింది. కూరలు టేస్ట్ వచ్చేందుకు వాడుతుంటారు. మోతాదుకు మించి వాడొద్దని వైద్య నిపుణులు పదే పదే హెచ్చరిస్తుంటారు. రామేశ్వరం కేఫ్‌లో కిచెన్ అధ్వానంగా ఉంది. ఎక్కడ చూసిన బొద్దింకలు కనిపించాయి. రామేశ్వరం కేఫ్‌కు ఉన్న పేరును చూసి ఫుడ్ కోసం వినియోగదారులు వస్తుంటారు. అక్కడ ఏ మాత్రం శుచి, శుభ్రత లేదు.

## మిగిలిన చోట్ల కూడా..

రామేశ్వరం కేఫ్ అని కాదు మిగిలిన కొన్ని హెూటళ్లు కూడా ఇలానే వ్యవహరిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు పర్యటించిన సమయంలో ఆ విషయం బయట పడింది. నోటీసులు ఇస్తే.. వద్దు, ఇక నుంచి అలా చేయం అని అధికారులను బతిమిలాడుతున్నారు. తీరా చూస్తే ఎప్పటిలాగానే వ్యవహరిస్తున్నారు. హెూటల్ వచ్చి తినే కస్టమర్ల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. శుచి, శుభ్రత పాటించని హెూటళ్లు, ఎక్స్ పైరీ డేట్ పూర్తయిన పదార్థాలు వాడిన హెూటళ్లను శాశ్వతంగా సీజ్ చేయాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు..

# స్వామి వారి సేవలు ఇకపై ఆన్‌లైన్‌లో..



**యాదాద్రి, నేటిధాత్రి :**
యాదాద్రి భక్తులకు శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఉన్నతాధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. స్వామి వారి దర్శనంతో పాటు ఆర్జిత సేవలు ఇకపై ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చని భక్తులకు తెలిపారు. స్వామి వారిని దర్శించుకొనేందుకు నిత్యం లక్షలాది మంది భక్తులు యాదాద్రికి తరలి వస్తున్నారని... ఈ నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు దేవస్థానం ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఆ క్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం తీసుకు వచ్చిన సౌకర్యాలన్నీ యాదాద్రిలో తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అందులోభాగంగానే ఆన్‌లైన్ సేవలు తీసుకు వచ్చామని వివరించారు. ఆన్‌లైన్‌లో yadadritemple.telangana.gov.in. వెబ్‌సైట్‌లోకి వెళ్లి.. టికెట్లు బుక్ చేసుకోవచ్చని భక్తులకు సూచించారు. ఇక ఇదే వెబ్‌సైట్ నుంచి ఈ హుండీకి విరాళాలు ఇవ్వ వచ్చునని భక్తులకు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా గంట ముందు స్వామి వారి దర్శనం, పూజ కైంకర్యాలకు బుక్ చేసుకో వచ్చని యాదాద్రి దేవస్థానం ఉన్నతాధికారులు వివరించారు.

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత మహిమాన్విత పుణ్య క్షేత్రాలు చాలానే ఉన్నాయి. వాటిలో యాదాద్రి ఒకటి. యాదగిరిగుట్టలో కొలువు తీరిన శ్రీలక్ష్మీనరసింహస్వామి.. భక్తుల కోరిన కోరికలు తీరుస్తాడని ప్రజలు బలంగా నమ్ముతారు. మరోవైపు ఆ ఆలయాన్ని పునర్నిర్మాణం చేశారు. ఆ క్రమంలో యాదగిరిగుట్ట కాస్తా యాదాద్రిగా మారింది. తిరుమల తరహాలోనే యాదాద్రిలో ఆలయ నిర్మాణం చేపట్టారు.
దీంతో మాఢ వీధులు, స్వామి వారి పూజా కైంకర్యాలు, ఆర్జిత సేవలు, వీఐపీ దర్శనాలు, ప్రసాదాలతో యాదాద్రి.. తెలంగాణ తిరుమలగా రూపుదిద్దుకొంది. ఇంకోవైపు వీఐపీ, వీవీఐపీలు, సిఫార్సులపై వచ్చే భక్తులకు రూ. 300 టికెట్ ద్వారా బ్రేక్ దర్శనం కల్పిస్తున్నారు. రూ. 150 చెల్లించి శీఘ్ర దర్శనం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉంది. కానీ అన్ని సేవలను ఇకపై ఆన్‌లైన్ ద్వారా అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు యాదాద్రి దేవస్థానం ఉన్నతాధికారులు తెలిపారు..




# ఆర్ఆర్ఆర్‌పై హాలీవుడ్ నటి ప్రశంసల జల్లు





గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద మరోసారి తెలుగు సినిమా స్థాయిని పెంచిన చిత్రాల్లో టాప్‌లో ఉంటుంది ఆర్ఆర్ఆర్ ఈ మూవీ అనౌన్స్‌మెంట్ నుంచి విడుదలయ్యే వరకు ఏదో రకంగా వార్తల్లో నిలిచింది. ఇక విడుదల తర్వాత కూడా నేటికి ఎవరో ఒక సెలబ్రిటీ ఆర్ఆర్ఆర్ గురించి మాట్లాడుతున్నారంటే సినిమా క్రేజ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమాపై ఇప్పటికే వరల్డ్‌వైడ్‌గా చాలా మంది సెలబ్రిటీలతోపాటు రాజకీయ వేత్తలు ప్రశంసల వర్షం కురిపించారు. తాజాగా ఈ జాబితాలో పాపులర్ హాలీవుడ్ నటి కూడా చేరిపోయింది. ఆస్కార్ విన్నింగ్ నటి అన్నే హత్వే ప్రశంసలు కురిపించింది. ది ఐడియా ఆఫ్ యూ ప్రీమియర్ షోలో ఈ భామ మాట్లాడుతూ.. ఆర్ఆర్ఆర్ అందరిలాగే నాకు కూడా నచ్చింది. ఈ మూవీ చాలా అద్భుతం. ఆర్ఆర్ఆర్ టీంతో కలిసి పనిచేయడం ఒక కల అని చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆర్ఆర్ఆర్ రాంచరణ్, జూనియర్ ఎన్టీఆర్ లను గ్లోబల్ స్టార్లను చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆర్ఆర్ఆర్ నుంచి నాటు నాటు సాంగ్ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో అత్యున్నత ఆస్కార్ (%ాంఝితీ% 2023) పురస్కారం అందుకుందని తెలిసిందే. ఎపిక్ డ్రామా ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన ఆర్ఆర్ఆర్‌లో రాంచరణ్ అల్లూరి సీతారామరాజు పాత్రలో నటించగా.. జూనియర్ ఎన్టీఆర్ కొమ్రంభీంగా నటించాడు. అలియాభట్, అజయ్ దేవ్‌గన్, శ్రియాశరణ్, ఒలివియా మొర్రీస్, సముద్రఖని ఇతర కీలక పాత్రలు పోషించారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య తెరకెక్కించారు.

# రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకున్న శర్వానంద్ 'మనమే'

టాలీవుడ్ మోస్ట్ ప్రామిసింగ్ యాక్టర్ శర్వానంద్ కథానాయకుడిగా చేస్తున్న తాజా చిత్రం మనమే ఈ సినిమాకు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తుండగా.. కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే టైటిల్ గ్లింప్స్‌తో పాటు టీజర్ రిలీజ్ చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మూవీ నుంచి చిత్రయూనిట్ విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను జూన్ 07న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో ఒక డిఫెరెంట్ లవ్ స్టోరీ ను చూపించబోతున్నట్లు శ్రీరామ్ ఆదిత్య తెలిపాడు. పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కిస్తోన్న ఈ చిత్రంలో విక్రమ్ ఆదిత్య, సీరత్ కపూర్, ఆయేషా ఖాన్, వెన్నెల కిషోర్, రాహుల్ రవీంద్రన్, రాహుల్ రామకృష్ణ, శివ కందుకూరి, సుదర్శన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తుండగా.. హేషామ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నాడు.



# వరలక్ష్మీ 'కూర్మ నాయకి' నుంచి కొత్త పోస్టర్ రిలీజ్

తమిళ నటి వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'కూర్మ నాయకి'(). ఈ సినిమాకు కె.హర్ష వర్ధన్ దర్శకత్వం వహిస్తుండగా.. కాలభైరవ ప్రొడక్షన్స్, ఎం ఎం క్రియేషన్స్ బ్యానర్‌లపై కె.విజిత రావు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే వినూత్నమైన సోషియో ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక తాజాగా నేడు కూర్మ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మూవీ నుంచి కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. హాలీవుడ్ తరహాలో ఉన్న ఈ పోస్టర్ నెట్టింట వైరల్‌గా మారింది. 'ఒక దొంగ, దేవుడు, దెయ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుంది. వరలక్ష్మీ శరత్‌కుమార్ పాత్ర గత చిత్రాలకు పూర్తి భిన్నంగా ఉంటుంది' అని చిత్రబృందం పేర్కొంది. అన్ని వర్గాలను మెప్పించే కాన్సెప్ట్ ఇదని నిర్మాత కె.విజిత రావు పేర్కొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: రామ్, సంగీతం: శేఖర్‌చంద్ర, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: కె.హర్షవర్ధన్.





# కేన్స్‌లో అదితి మెరుపులు

## హాఫ్ షోల్డర్ వైట్ అండ్ బ్లాక్ డ్రెస్‌లో రెడ్ కార్పెట్‌పై హొయలు

కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంత క్రేజ్ ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. వరల్డ్‌వైడ్‌గా సినీ తారలంతా ఈ ఫెస్టివల్‌లో సందడి చేస్తుంటారు. డిజైనర్ దుస్తుల్లో ఈవెంట్‌కే కొత్త అందాన్ని తీసుకొస్తుంటారు. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా కొనసాగుతోంది. మే 14వ తేదీన ప్రారంభమైన ఈ ఈవెంట్ 25వ తేదీ వరకూ జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన సినీ ప్రముఖులు, డిజైనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని రెడ్ కార్పెట్‌పై సందడి చేస్తున్నారు. ఇక బాలీవుడ్ ఇండస్ట్రీ నుంచి కూడా చాలా మంది తారలు ఈ వేడుకల్లో తళుక్కున మెరుస్తూ అందరినీ ఆకర్షిస్తున్నారు. ఇప్పటికే మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్, శోభిత ధూళిపాళ, ఊర్వశి రౌతెలా, కియారా అద్వానీ సహా పలువురు హీరోయిన్లు, డిజైనర్లు రెడ్ కార్పెట్‌పై హొయలు పోయారు. తాజాగా హైదరాబాదీ ముద్దుగుమ్మ అదితీరావు హైదరి (%ూాఎ్టఅ ఝశీ ువఎఝతీఱ%) కేన్స్‌లో మెరిశారు. హాఫ్ షోల్డర్ వైట్ అండ్ బ్లాక్ ఔట్‌ఫిట్‌తో రెడ్ కార్పెట్‌పై సందడి చేశారు. ఎర్ర తివాచీపై అదితి అలా నడుస్తూ వస్తుంటే కెమెరా కళ్లన్నీ ఆమెవైపే తిరిగాయి. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అంతకు ముందు ఈవెంట్‌లో భాగంగా ఫ్రెంచ్ రివేరాకు చేరుకున్న అదితి అక్కడ ఫొటో షూట్‌లో పాల్గొన్న విషయం తెలిసిందే. స్టైలిష్ ఫ్లోరల్‌డ్రెస్‌లో కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ ఫొటో షూట్‌కు సంబంధించిన చిత్రాలను సైతం అదితి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో షేర్ చేసుకుంది. అవికూడా ప్రస్తుతం నెట్టింట ఆకట్టుకుంటున్నాయి. ఇక సినిమాల విషయానికొస్తే ఈ భామ ఇటీవలే సంజయ్ లీలా భన్సాలీ డైరెక్ట్ చేసిన హీరామండి నెట్‌ఫ్లిక్స్ సిరీస్‌లో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో మెరిసింది. హీరామండిలో అదితీ పోషించిన బిబ్బోజాన్ పాత్రకు అద్భుతమైన స్పందన వస్తోంది. ప్రస్తుతం అదితీరావు హైదరి గాంధీ టాక్స్, %ాఱశీఅవం౦% సినిమాల్లో నటిస్తుండగా.. అవి ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్నాయి.



# ముచ్చటగా మూడోసారి..

## ఆ స్టార్ దర్శకుడితో కింగ్ కొత్త ప్రాజెక్ట్..?

ఈ ఏడాది నా సామి రంగా సినిమాతో మంచి హిట్ అందుకున్నాడు టాలీవుడ్ మన్మథుడు అక్కినేని నాగార్జున. అయితే ఈ సినిమా అనంతరం నాగ్ వరుస ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెడుతున్నాడు. ఇప్పటికే తమిళ నటుడు ధనుష్ %-% శేఖర్ కమ్ముల కాంబోలో వస్తున్న కుబేరా చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న నాగ్ దీని తర్వాత నా సామి రంగ దర్శకుడు విజయ్ బిన్నితో మరో మూవీ చేయనున్నాడు. అయితే ఈ రెండు ప్రాజెక్ట్‌లు కాకుండా ఒక క్రేజీ ప్రాజెక్ట్ ఇప్పుడు ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతుంది. కింగ్ నాగార్జున ఈ రెండు సినిమాల అనంతరం డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్‌తో సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ ఇద్దరి కాంబోలో శివమణితో పాటు సూపర్ చిత్రాలు రాగ కమర్షియల్‌గా భారీ విజయాలు సాధించాయి. మళ్ళీ ఫైనల్ గా ఇన్నేళ్ల తర్వాత ఈ క్రేజీ కాంబినేషన్ నుంచి హ్యాట్రిక్ ప్రాజెక్ట్ పడబోతోంది అంటూ రూమర్స్ మొదలయ్యాయి. మరి ఇందులో నిజమెంతుందో తెలియదు కానీ ఈ ప్రాజెక్ట్ కోసం అటు నాగ్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ ఎదురుచూస్తున్నారు. పూరీ జగన్నాథ్ ప్రస్తుతం రామ్ పోతినేనితో "డబుల్ ఇస్మార్ట్" తెరకెక్కిస్తున్నాడు. ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



# త్వరలో బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలు

▶▶ప్రతి అడుగులోనూ నీ వెంటే అంటూ అక్షతా మూర్తి స్పెషల్ పోస్ట్

దేస్క్, నేటిధాత్రి:

బ్రిటన్‌లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో అధికార కన్జర్వేటివ్ పార్టీకి ఓటమి ఖాయమంటూ అత్యధిక ఒపీనియన్ పోల్స్ అంచనా వేస్తున్న తరుణంలో ఆ దేశ ప్రధాన మంత్రి రిషి సునాక్ బుధవారం ఈ ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో రిషి సునాక్ భార్య అక్షతా మూర్తి సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. 'నీ ప్రయాణంలో వేసే ప్రతి అడుగులో నేను నీ వెంటే ఉంటా..' అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు భర్త రిషి సునాక్‌తో దిగిన పొటోలను జత చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ తెగ వైరల్ అవుతోంది. కాగా, గత 14 ఏళ్లుగా బ్రిటన్‌లో కన్జర్వేటివ్ పార్టీ అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. ఇక రెండేళ్ల క్రితం ఆ దేశ ప్రధానిగా భారత సంతతికి చెందిన రిషి సునాక్ బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారు. అయితే, ప్రధానిగా సునాక్ తీసుకున్న నిర్ణయాలపై సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు జరగబోయే ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. ఈ ఎన్నికల్లో అధికార కన్జర్వేటివ్ పార్టీ కి ఓటమి ఖాయమంటూ అత్యధిక ఒపీనియన్ పోల్స్ అంచనా వేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో విపక్ష లేబర్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని అంచనాలు వెలువడుతున్నాయి. ఈ తరుణంలో సార్వత్రిక ఎన్నికల తేదీలపై జరుగుతున్న ప్రచారానికి ముగింపు పలుకుతూ ఎన్నికల డేట్స్‌ను రిషి సునాక్ ప్రకటించారు. బుధవారం ప్రధాని అధికారిక నివాసం '10 డౌనింగ్ స్ట్రీట్' వద్ద వర్షంలో తడుస్తూనే ఆయన ఈ ప్రకటన చేశారు. 'బ్రిటన్ ప్రజలు తమ భవిష్యత్తు ఎలా ఉండాలో ఎంచుకునే సమయం వచ్చింది. ఆర్థిక మంత్రిగా, ప్రధానమంత్రిగా ఎన్నో విజయాలను సాధించాం. దేశ ప్రజల రక్షణ కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మీకు హామీ ఇస్తున్నా. దేశాధినేత కింగ్ చార్లెస్ %×××%తో మాట్లాడాను. పార్లమెంట్‌ను రద్దు చేయమని అభ్యర్థించాను. ఇందుకు రాజు కూడా అనుమతించారు. జూలై 4న దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి' అని రిషి సునాక్ వెల్లడించారు.



# పావుగంటలో వజ్రం తయారీ

(స్పెషల్ టాస్క్ బ్యూరో) హైదరాబాద్, నేటిధాత్రి:

సహజసిద్ధంగా వజ్రం ఏర్పడాలంటే వందల ఏండ్ల సమయం కావాలి. ప్రయోగశాల్లో కృత్రిమ వజ్రాన్ని తయారు చేయాలంటే కనీసం రెండు వారాల సమయం అవసరం. అయితే, దక్షిణ కొరియాలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బేసిక్ సైన్స్‌కు చెందిన శాస్త్రవేత్త రాడ్నే రూఫ్ కేవలం 15 నిమిషాల్లోనే వజ్రాన్ని తయారు చేయగలిగే సాంకేతికతను అభివృద్ధి చేశారు. గాలియమ్–నికెల్–ఐరన్ మిశ్రమానికి సిలికాన్, కార్బన్‌ను కలిపి ఈ వజ్రాన్ని తయారు చేసినట్టు రూఫ్ పేర్కొన్నారు.

# ఘోర ప్రమాదం..

## కొండచరియలు విరిగిపడి 100 మందికిపైగా మృతి



దేస్క్, నేటిధాత్రి:

పాపువా న్యూ గునియా లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మారుమూల గ్రామంలో కొండచరియలు విరిగిపడి సుమారు 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఆస్ట్రేలియా బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ న్యూస్ నివేదిక ప్రకారం.. పాపువా న్యూ గునియా రాజధాని పోర్ట్ మోరెస్బీకి వాయువ్యంగా 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎంగా ప్రావిన్స్ లోని కౌకలం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల (స్థానిక కాలమానం ప్రకారం) సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రస్తుత అంచనా ప్రకారం ఈ ప్రమాదంలో 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు తెలిపారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బండరాళ్లు, శిథిలాలు, చెట్ల కింద మృతదేహాలను తొలగించేందుకు అధికారులు, స్థానికులు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

# మీ మలం ఖరీదు.. రూ. 1.4 కోట్లు

హైదరాబాద్, నేటిధాత్రి:

హైదరాబాద్, మలాన్ని (పూప్) పంపిస్తే ఏడాదికి రూ. 1.4 కోట్లు చెల్లిస్తామని అమెరికాకు చెందిన హ్యూమన్ మైక్రోబ్స్ కంపెనీ ప్రకటించింది. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండే వారి నుంచే దీన్ని తీసుకొంటామని వెల్లడించింది. అయితే పూప్ ట్రాన్స్‌ప్లాంట్ (ఫెకల్ ట్రాన్స్‌ప్లాంట్) ప్రయోగాల కోసమే కంపెనీ ఈ ప్రకటన చేసినట్టు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. డోనర్ నుంచి సేకరించిన పూప్‌ను డ్రైఐస్, ఎలక్ట్రోలైట్ తదితర ప్రక్రియల్లో శుద్ధిచేస్తారు.






# రైసీపై అటాక్ జరగలేదు..

## కూలగానే హెలికాప్టర్‌లో మంటలు

టెహ్రాన్, నేటిధాత్రి:

ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. అయితే ఆ హెలికాప్టర్‌పై అటాక్ ఏమీ జరగలేదని ఆ దేశ మీడియా ప్రకటించింది. హెలికాప్టర్ కూలిన వెంటనే దాంట్లో మంటలు వ్యాపించినట్లు మిలిటరీ విచారణాధికారులు పేర్కొన్నారు. సైనిక దళాలకు చెందిన జనరల్ స్టాఫ్ దీనిపై ప్రకటన రిలీజ్ చేశారు. అజర్‌బైజాన్ బోర్డర్ సమీపంలో ఆదివారం జరిగిన ప్రమాదంలో అధ్యక్షుడు రైసీతో పాటు మొత్తం ఆరు మంది మరణించారు. దాంట్లో విదేశాంగ మంత్రి కూడా ఉన్నారు. హెలికాప్టర్ కూలడాని ముందు కంట్రోల్ టవర్, హెలికాప్టర్ సిబ్బంది మధ్య జరిగిన సంభాషణల్లో ఎటువంటి అనుమానం వ్యక్తం కాలేదని మిలిటరీ జనరల్ పేర్కొన్నారు. హెలికాప్టర్ కూలడానికి 90 సెకన్ల ముందు ఆ హెలికాప్టర్‌కు ఎస్కార్ట్‌గా వెళ్తున్న మరో రెండు హెలికాప్టర్ల మధ్య చివరి కమ్యూనికేషన్ జరిగినట్లు అధికారులు తేల్చారు. హెలికాప్టర్‌పై ఫైరింగ్ జరిగినట్లు ఎటువంటి ఆధారాలు లేవని, ఆ హెలికాప్టర్ వెళ్తున్న మార్గంలో కూడా ఎటువంటి మార్పు లేదన్నారు. పూర్తిగా మంచు పట్టిన పర్వత శ్రేణుల్లో ఎగిరిన బెల్ కంపెనీ హెలికాప్టర్ పర్వతాలపై కూలింది. ఆదివారం ప్రమాదం జరగ్గా.. సోమవారం ఆ ప్రాంతాన్ని గుర్తించారు. మాషాద్‌లో ఉన్న ఇమామ్ రీజా మసీదు వద్ద అధ్యక్షుడు రైసీ పార్థీవదేహాన్ని ఖననం చేశారు.

# కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో భారతీయ డైరెక్టర్‌కు ఫస్ట్ ప్రైజ్





కేన్స్: నేటిధాత్రి:

కేన్స్ 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో ఇండియాకు అవార్డు దక్కింది. మైసూరుకు చెందిన ఫిల్మ్‌మేకర్ చిదానంద ఎస్ నాయక్‌ను అవార్డు వరించింది. సన్‌ఫ్లవర్స్ వర్ ద ఫస్ట్ వన్స్ టు నో అనే ఫిల్మ్‌కు లా సినెఫ్ అవార్డు దక్కింది. పూణెలోని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాలో టెవివిజన్ వింగ్‌లో ఆయన ఏడాది కోర్సు చేశారు. దానిలో భాగంగా తీసిన సన్‌ఫ్లవర్స్ చిత్రానికి ఆ అవార్డు దక్కింది. కన్నడ జానపదులకు చెందిన ఓ మహిళ జీవితకథ ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. లా సినెఫ్ మూడవ బహుమతి కూడా భారతీయులకే దక్కింది. బన్నీవుడ్ అనే యానిమేషన్ చిత్రం తీసిన భారతీయ సంతతి మహిళ మాన్సీ మహేశ్వరిని అవార్డు వరించింది. మీరట్‌లో మహేశ్వరి జన్మించారు. ఎన్‌ఐఎఫ్‌టీ ఢిల్లీలో ఆమె విద్యాభ్యాసం చేశారు. యూకేలోని నేషనల్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ స్కూల్లో కూడా ఆమె చదివారు. లా సినెఫ్ అవార్డుల్లో రెండో ప్రైజ్‌ను కొలంబియా యూనివర్సిటీ డైరెక్టర్ ఆస్యా సెగలోవిచ్‌కు దక్కింది. ఫస్ట్ ప్రైజ్ గెలిచిన వారికి 15000 యూరోలు గ్రాంట్ ఇస్తారు. రెండో ప్రైజ్ విన్నర్‌కు 11,250 యూరోలు, మూడవ ప్రైజ్ విన్నర్‌కు 7500 యూరోలు దక్కుతాయి. అవార్డు దక్కిన సినిమాలను జూన్ 3వ తేదీన సినిమా డు పాంథియన్ థియేటర్‌లో స్క్రీన్ చేస్తారు. గడిచిన అయిదేళ్లలో లా సినెఫ్ అవార్డుల్లో ఇండియాకు ఫస్ట్ ప్రైజ్ దక్కడం ఇది రెండో సారి. 2020లో ఎఫ్‌టీఐఐకి చెందిన అస్మితా గుహ నియోగికి అవార్డు దక్కింది. ఆమె క్యాట్ డాగ్ అనే చిత్రాన్ని తీశారు.

FOLLOW US neti_dhatri
WATCH US Netidhatri TV
FOLLOW US netidhatri
FOLLOW US Netidhatri News
25-05-2024 నేటిధాత్రి




# బెస్ట్ ఓనర్ కావ్య మారన్..

సన్‌రైజర్స్ హైదరాబాద్ సహ యజమాని కావ్య మారన్ క్రికెట్ ప్రేమికులకు సుపరిచితమే. ఎస్ఆర్‌హెచ్ గెలిస్తే కావ్య చేసే సంబరాలు నెట్టింటిని షేక్ చేస్తుంటాయి. జట్టు ఓటమిపాలైనప్పుడూ కావ్య బాధపడిన రియాక్షన్ కూడా వైరల్‌గా మారతుంటుంది. సోషల్ మీడియాలో ఆమె క్రేజ్ అంతలా ఉంటుంది. అయితే ఐపీఎల్ వేలంలో కావ్య పాల్గొన్న సందర్భాల్లో మాత్రం విమర్శలే ఎక్కువగా వస్తుంటాయి. ఆటగాళ్లను వ్యూహాత్మకంగా సొంత చేసుకోవడంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్మెంట్ విఫలమవుతుంటుందని విమర్శలు తరుచూ వస్తుంటాయి. కానీ ఈ సీజన్‌లో మాత్రం విమర్శలకు బదులుగా పొగడ్తలు వెల్లువెత్తాయి. ప్యాట్ కమిన్స్ కోసం కావ్య మారన్ రూ. కోట్లు కుమ్మరించినప్పుడు తొలుత అందరూ ఆశ్చర్యపోయారు. ఓ ప్లేయర్ కోసం రూ. 20.50 కోట్లు వెచ్చించడం ఏంటని ప్రశ్నించారు. కానీ ఆ తర్వాత కావ్య మారన్ నిర్ణయాన్ని మెచ్చుకున్నారు. అయితే ఐపీఎల్‌లో బెస్ట్ ఫ్రాంచైజీ ఓనర్ కావ్య మారన్ అని ఎస్ఆర్‌హెచ్ ఓపెనర్ అభిషేక్ శర్మ సోదరి కోమల్ శర్మ అన్నారు. అత్యుత్తమ యజమాని కావ్యనే ఎందుకో ఆమె వివరించారు. సొంత జట్టును ప్రోత్సహించడమే కాకుండా, ప్రత్యర్థి జట్టును మెచ్చుకోవడం కావ్య ప్రత్యేకత అని కోమల్ శర్మ అన్నారు. సోషల్ మీడియా వేదికగా కావ్యను కోమల కొనియాడారు. "క్రికెట్‌ను ఎంతో ఆస్వాదిస్తుంది. తన జట్టును ప్రోత్సహిస్తుంది. ప్రత్యర్థి టీమ్‌ను కొనియాడుతుంది. కావ్య మారన్ బెస్ట్ ఓనర్" అని కోమల్ పేర్కొన్నారు. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ విషయానికొస్తే.. గత సీజన్‌లో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన ఎస్ఆర్‌హెచ్ ఈ సీజన్‌లో విజయాలతో హోరెత్తిస్తున్న సంగతి తెలిసిందే. టాప్-2లో నిలిచి ప్లేఆఫ్స్‌కు చేరింది. అయితే క్వాలిఫయిర్-1లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓడింది. ఫైనల్ బెర్తు కోసం ఇవాళ చెపాక్ వేదికగా క్వాలిఫయర్-2లో రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తే చెపాక్ వేదికగానే ఆదివారం జరగనున్న టైటిల్ పోరులో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో పోటీపడుతుంది.

# టీమిండియాలో పెద్ద ఎత్తున రాజకీయాలు

## »టీమిండియా కొత్త కోచ్‌పై స్పందించిన జై షా

టీమిండియా హెడ్ కోచ్ పదవి కోసం బీసీసీఐ దరఖాస్తులను ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవీకాలం జూన్ చివరితో ముగియనుంది. టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం కొత్త కోచ్ బాధ్యతలు చేపడతాడు. అయితే బీసీసీఐ ఆఫర్ ఇస్తున్నా కోచ్ పదవిని చేపట్టడానికి విదేశీ మాజీ క్రికెటర్లు ఆసక్తి చూపించట్లేదని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కోచ్‌గా బాధ్యతలు అందుకున్న తర్వాత కుటుంబంతో ఎక్కువ సమయాన్ని గడపలేమని రికీ పాంటింగ్ పేర్కొన్నాడు. భారత కోచ్‌గా తీవ్ర స్థాయిలో ఒత్తిడి, రాజకీయాలను ఎదుర్కోవాల్సి వస్తుందని జస్టిన్ లాంగర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీలకు బీసీసీఐ ప్రధాన కార్యదర్శి జై షా కౌంటర్ ఇచ్చారు. టీమిండియా హెడ్ కోచ్ పదవి కోసం బీసీసీఐ ఎవరినీ సంప్రదించలేదని జై షా స్పష్టం చేశారు. 'నేను కానీ, బీసీసీఐ ఆఫీస్ బేరర్లు ఎవరూ కానీ ఏ ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్‌ను సంప్రదించలేదు. మీడియాలో వస్తున్న వార్తలన్నీ అవాస్తవం. హెడ్ కోచ్‌గా సరైన వ్యక్తినే ఎంపిక చేస్తాం. అదంతా ఓ ప్రణాళిక ప్రకారంగా జరుగుతుంది. భారత క్రికెట్ స్వరూపాన్ని సరిగ్గా అర్థం చేసుకున్న వారి కోసం చూస్తున్నాం. అద్భుత నైపుణ్యంతో జట్టును ఉన్నత శిఖరాలకు చేర్చే వారినే ఎంపిక చేస్తాం. దేశవాళీ క్రికెట్ గురించి పూర్తిగా తెలిసిన వారిని తీసుకొనేందుకు మొగ్గు చూపిస్తాం' అని జై షా స్పష్టం చేశారు. టీమిండియా హెడ్ కోచ్ పదవి కోసం మే 27 దరఖాస్తుల స్వీకరణకు చివరి గడువు. ఇప్పటి వరకు ఎవరు అప్లై చేశారనేది ఇంకా తెలియరాలేదు. చెన్నై సూపర్ కింగ్స్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ వైపే బీసీసీఐ ఎక్కువ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఏడాదిలో పది నెలల పాటు భారత జట్టుతో ఉండటమే అతడికి ఇబ్బందిగా ఉందని సమాచారం. ఈ విషయంలో ఫ్లెమింగ్‌ను ఒప్పించే బాధ్యతను ఎంఎస్ ధోనీపై బీసీసీఐ పెట్టినట్లు వార్తలు వచ్చాయి. టీమిండియా మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ పేరు కూడా రేసులో ఉందట. తాను దరఖాస్తు చేయడం లేదని రికీ పాంటింగ్ ఇప్పటికే వెల్లడించాడు. జస్టిన్ లాంగర్ ఈ భారాన్ని మోయలేనని చేతులెత్తేశాడు. జై షా వ్యాఖ్యలను బట్టి భారత నుంచే కోచ్ ఉంటాడని స్పష్టమవుతోంది.




# పాక్ జర్నలిస్ట్ నోరు మూయించిన రైనా!



టీమిండియా మాజీ క్రికెటర్, వరల్డ్ కప్ విన్నర్ సురేశ్ రైనాను ఓ పాకిస్థాన్ స్పోర్ట్స్ జర్నలిస్ట్ ఎక్స్ వేదికగా ట్రోల్ చేశాడు. దీనికి రైనా తనదైన శైలిలో బదులిచ్చాడు. అదిరిపోయే సమాధానంతో సదరు పాక్ జర్నలిస్ట్ నోరు మూయించాడు. ప్రస్తుతం ఈ ట్వీట్స్ సోషల్ మీడియా వేదికగా వైరల్‌గా మారాయి. సురేశ్ రైనా సమయస్ఫూర్తికి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.ఐపీఎల్‌కు గుడ్‌బై చెప్పిన అనంతరం సురేశ్ రైనా కామెంటేటర్‌గా తన రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. హిందీ వ్యాఖ్యానంతో అభిమానులను అలరిస్తున్నాడు. తనదైన ఛలోక్తులతో పాటు సీఎస్‌కే మాజీ ఆటగాడిగా.. ధోనీ సన్నిహితుడిగా తన జ్ఞాపకాలను పంచుకుంటున్నాడు. కామెంట్రీలో ఆరితేరిన సురేశ్ రైనాను ఓ మ్యాచ్ సందర్భంగా ఆకాశ్ చోప్రా రిటైర్మెంట్‌పై పునరాలోచన చేస్తావా? అని ప్రశ్నించాడు. దానికి రైనా.. యూటర్న్ తీసుకునేందుకు తాను ఏమైనా షాహిద్ అఫ్రిదినా? అని ప్రశ్నించాడు. షాహిద్ అఫ్రిది తన కెరీర్‌లో చాలా సార్లు రిటైర్మెంట్‌పై యూటర్న్ తీసుకున్నాడు. ఈ క్రమంలోనే అఫ్రిది పేరు చెప్పి రైనా నవ్వులు పూయించాడు. ఇక రైనా కామెంట్స్‌ను మనసులో పెట్టుకున్న పాకిస్థాన్ స్పోర్ట్స్ కంటెంట్ రైటర్ ఇమ్రాన్ సిద్ధిఖ్ అదును కోసం ఎదురు చూసి.. రైనాను ట్రోల్ చేశాడు. ఇటీవల షాహిది అఫ్రిదిని ఐసీసీ.. టీ20 ప్రపంచకప్‌కు ప్రచారకర్తగా ఎంపిక చేసింది. ఇదే విషయాన్ని తెలియజేస్తూ సురేశ్ రైనాను ఇమ్రాన్ ఎగతాళి చేసే ప్రయత్నం చేశాడు. 'షాహిద్ అఫ్రిదిని ఐసీసీ.. టీ20 ప్రపంచకప్ అంబాసిడర్‌గా ప్రకటించింది. హలో సురేశ్ రైనా ఇప్పుడు ఏం అంటావ్?'అని ట్వీట్ చేశాడు. ఇందుకు సురేశ్ రైనా దిమ్మదిరిగే సమాధానం ఇచ్చాడు. 'నేనేం ఐసీసీ ప్రచారకర్తను కాదు. కానీ 2011 ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యుడిని. మోహాలీలో మేం ఆడిన మ్యాచ్ గుర్తుందా? నాకు తెలిసి ఆ మ్యాచ్ నీకు మరిచిపోలేని జ్ఞాపకాలను గుర్తు చేస్తుందనుకుంటా?' అని నోరు మూయించాడు. 2011 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో షాహిద్ అఫ్రిది సారథ్యంలోని పాకిస్థాన్‌ను భారత్ 29 పరుగుల తేడాతో ఓడించి ఫైనల్ చేరింది. ఈ మ్యాచ్‌లో సురేశ్ రైనా 36 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టీ20 ప్రపంచకప్ 2024కు ఐసీసీ షాహిద్ అఫ్రిది, యువరాజ్ సింగ్, క్రిస్ గేల్‌తో పాటు ఉసెన్ బోల్ట్‌లను ఐసీసీ ప్రచారకర్తలుగా ప్రకటించింది.

# డీకే నీకు ఎప్పటికీ రుణపడి ఉంటా



టీమిండియా వెటరన్ వికెట్ కీపర్ దినేశ్ కార్తిక్ ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఐపీఎల్ 2024 సీజన్ ఎలిమినేటర్ మ్యాచ్ అనంతరం డీకే రిటైర్‌మెంట్ ప్రకటించాడు. ఈ సందర్భంగా బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. కార్తిక్‌ను ఓదార్చిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తాజాగా డీకేతో తనకున్న అనుబంధంపై కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను తొలిసారి డీకేను కలిసిన సందర్భంగా ఇంకా గుర్తుందన్నాడు. సమస్యను ఎలా అధిగమించాలనేదానిపై అవగాహన కల్పించాడని, ఆ అమూల్యమైన సలహాకు ఎప్పటికీ రుణపడి ఉంటా అని విరాట్ పేర్కొన్నాడు. విరాట్ కోహ్లీ మాట్లాడుతూ%ా% 'నేను తొలిసారి దినేష్ కార్తిక్‌ను కలిసిన సందర్భంగా ఇంకా గుర్తుంది. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో ఇద్దరం ఆడాం. 2009 ఛాంపియన్స్ ట్రోఫీ అది. డీకేతో కలిసి మొదటిసారి డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకున్నా. 'కార్తీక్ చాలా సరదాగా ఉంటాడు. అయితే హైపర్ యాక్టివ్. కన్‌ఫ్యూజ్డ్ పర్సన్ కూడా. ఎప్పుడూ తిరుగుతూనే ఉంటాడు' డీకేపై నాకు కలిగిన తొలి ఇంప్రెషన్ ఇదే. డీకే అద్భుతమైన ప్రతిభావంతుడు. అప్పటికీ ఇప్పటికీ అతడిలో ఏ మార్పులేదు. మైదానం వెలుపల అతడి సంభాషణలు ఆసక్తికరంగా ఉంటాయి. చాలా విషయాలపై మంచి నాలెడ్జ్ ఉంటుంది. క్రికెటేతర అంశాల గురించీ చెబుతాడు' అని తెలిపాడు. 'ఐపీఎల్ 2022 సీజన్ నాకు గొప్పగా ఏమీ లేదు. ఆత్మవిశ్వాసం విషయంలో చాలా ఇబ్బంది పడ్డా. అప్పుడు డీకే నా పక్కనే కూర్చొని నా సమస్యను వివరించాడు. దాన్ని ఎలా అధిగమించాలనేదానిపై సూచన ఇచ్చాడు. థ్యాంక్యూ డీకే.. నీ సలహాలతో మెరుగ్గా రాణించగలుగుతున్నా. నీకు ఎప్పటికీ అతడికి రుణపడి ఉంటా' అని విరాట్ కోహ్లీ చెప్పుకొచ్చాడు. ఈ సీజన్‌లో డీకే 15 మ్యాచుల్లో 326 పరుగులు చేశాడు. ప్రపంచకప్ 2024లో చోటు దక్కించుకోవడంలో కుర్రాళ్లకు పోటీదారుగా నిలిచిన డీకే.. వయసురీత్యా అవకాశం అందుకోలేకపోయాడు. 38 ఏళ్ల డీకే ఇప్పటివరకు భారత్ తరపున 26 టెస్టులు, 94 వన్డేలు, 60 టీ20లు ఆడాడు.

# టీమిండియాలో పెద్ద ఎత్తున రాజకీయాలు

## ♦కేఎల్ రాహుల్ సంచలన వ్యాఖ్యలు!



టీ20 ప్రపంచకప్ 2024 ముగిసిన తర్వాత టీమిండియా హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగుస్తుంది. నివేదికల ప్రకారం ద్రవిడ్ మరోసారి కోచ్‌గా కొనసాగడానికి ఆసక్తిగా లేనట్లు తెలుస్తోంది. దాంతో కొత్త కోచ్ కోసం బీసీసీఐ వెతుకుతోంది. ఇందుకోసం బీసీసీఐ ఇప్పటికే దరఖాస్తులను ఆహ్వానించగా.. మే 27 ఆఖరి గడువు. హెడ్ కోచ్ పదవిని బీసీసీఐ ఎవరితో భర్తీ చేస్తుందనే ఆసక్తి అందరిలో నెలకొంది. ప్రస్తుతానికి కోచ్ రేసులో స్టీఫెన్ ఫ్లెమింగ్, జస్టిన్ లాంగర్, రికీ పాంటింగ్, గౌతమ్ గంభీర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే టీమిండియా కోచ్ పదవిపై విదేశీ మాజీలు పెద్దగా ఆసక్తి చూపించట్లేదట. అందుకు కారణాలు లేకపోలేదు. టీమిండియాకు హెడ్ కోచ్‌గా ఉంటే.. కుటుంబంతో ఎక్కువ సమయాన్ని గడపలేమని రికీ పాంటింగ్ చెప్పాడు. స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా అదే కారణం చెప్పాడు. అయితే లక్నో సూపర్ జెయింట్స్ కోచ్ జస్టిన్ లాంగర్ చెప్పిన కారణం మాత్రం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. టీమిండియా కోచ్‌గా బాధ్యతలు చేపడితే.. ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందో లక్నో కెప్టెన్ కేఎల్ రాహుల్ తనకు చెప్పాడని ఓ బాంబు పేల్చాడు. భారత జట్టులో ఐపీఎల్ కంటే వెయ్యి రెట్ల ఒత్తిడి, పాలిటిక్స్ ఉంటాయని రాహుల్ తనకు చెప్పాడని లాంగర్ పేర్కొన్నాడు.బీబీసీ స్టంప్డ్ పాడ్‌కాస్ట్‌లో ఆస్ట్రేలియా మాజీ కోచ్ జస్టిన్ లాంగర్ మాట్లాడుతూ%ా% 'భారత జట్టు కోచ్ పదవి అద్భుతమైనది. కానీ నేను పోటీలో ఉండట్లేదు. టీమిండియా కోచ్ పదవి అందరినీ ఆకట్టుకునే పాత్ర అని నాకు తెలుసు. ఆస్ట్రేలియా జట్టుతో నాలుగేళ్లు పని చేశా. నిజాయితీగా చెప్పాలంటే నేను చాలా అలసిపోయా. భారత జట్టులో అధిక ఒత్తిడి ఉంటుంది. నేను కేఎల్ రాహుల్‌తో మాట్లాడాను. 'ఐపీఎల్‌లో ఒత్తిడి, రాజకీయాలు ఉన్నాయని మీకు తెలుసు. దానికి వెయ్యి రెట్లు అక్కడ ఉంటుంది' అని రాహుల్ చెప్పాడు. ఇదో మంచి సలహా. టీమిండియా కోచ్ మంచి జాబే, కానీ నాకు కాదు' అన్నాడు. రాహుల్ చేసిన సంచలన వ్యాఖ్యలు నెట్టింట దుమారం రేపుతున్నాయి.

# ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!



వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.

ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకుననా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..

**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జీ..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

# వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్ధ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్ధ్యాన్ని కూడా పెంచుతుంది.

కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.

ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కవుట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

# అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



# వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

# తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.

అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

## వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

## పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.



ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్-ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

## అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**

**విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**

**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**

**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**

**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**

**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**

**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

# ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్‌స్ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

# ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, బొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

# చిత్రపురిలో చిత్రవిచిత్ర దోపిడీ విన్యాసాలు - ఎపిసోడ్-5

# చిత్రపురికి నేటిధాత్రి అండ




## చిత్రపురిలో దశాబ్దాల మోసాలపై నేటిధాత్రి అక్షర కవాతు





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేంద్రరావు
9063524196, 9908658888



## అనిల్ వెనుక వున్న పెద్దల బాగోతాలన్నీ బైటపెడతాం



- ఫలించిన నేటిధాత్రి అక్షర పోరాటం
- అనిల్ అరెస్టుతో కార్మికులలో వెల్లివిరిసిన సంతోషం.
- నేటిధాత్రికి అభినందనల పర్వం.
- చిత్రపురిలో పె(గ)ద్దలు చేసిన అరాచకాలపై గళం విప్పుతున్న కార్మికులు.
- నేటిధాత్రితో ఒక్కసారిగా కార్మికులకు వచ్చిన ధైర్యం.
- చిత్రపురి చిట్టాలన్నీ విప్పుతాం.
- చీకటి కోణాలన్నీ వెలుగులోకి తెస్తాం.
- దోచుకున్న వారి బండారం బైట పెడతాం.
- జనం ముందు దోషులుగా నిలబెడతాం.
- తిన్నదంతా కక్కిస్తాం..
- అప్పటిదాకా నేటిధాత్రి విశ్రమించదు.
- అనిల్ అరాచాలు వెలుగులోకి తెచ్చాం.
- ప్రభుత్వం స్పందించేలా వార్తలు రాశాం.
- తప్పులు చేస్తున్నారని ప్రతిసారీ హెచ్చరిస్తూనే వున్నాం.
- కార్మికులకు అన్యాయం చెయొద్దని సూచిస్తూనే వున్నాం.
- అనిల్ పెడచెవిన పెట్టాడు... కటకటాలపాలయ్యాడు.
- నేటిధాత్రి ఇక్కడితో ఆగిపోదు...
- ఇప్పుడే అసలు కథ మొదలైంది.

**హైదరాబాద్,నేటిధాత్రి:**

చిత్ర పరిశ్రమలో శ్రీరంగ నీతులు చెప్పేవారు చాలా ఎక్కువ. ఎందుకంటే సినిమాల ఆఖరుకు చెప్పేది నీతే. కాని సినిమా మొత్తంలో చూపించేదంతా దిక్కుమాలిన పనులే. అవి నిజ జీవితంలో కూడా చూపించేవారు కూడా ఎక్కువే. అయితే అందరూ కాదు. ప్రతి వ్యవస్థలో మంచి వుంటుంది. చెడు వుంటుంది. అక్కడ కూడా అదే వుంది. కాకపోతే చెడు కొంచెం ఎక్కువ శాతం వుంటుంది. అసలే గ్లామర్ ప్రపంచం కావడం వల్ల కొన్ని పాల్లు ఎక్కువగా వుంటుంది. అడుగేస్తే అందం, చూస్తే డబ్బు చుట్టూ మోగిపోతాయి. అందుకే అక్కడ మోసాలు ఎక్కువ. అమాయకులు కూడా ఎక్కువే. ఎందుకంటే ఎక్కడ ఎక్కువ అమాయకులు వుంటారో అక్కడే ఎక్కువ మోసాలు జరుగుతుంటాయి. కొంతం అతి తెలివితేటలు వుండేవారు. ఎక్కువగా వుంటారు. అందుకే మోసాలు చేస్తుంటారు. ప్రపంచంలో సినీ పరిశ్రమలో వుండేవారంతా గొప్పవారు మరొక చోట వుండరన్నంతగా నమ్మిస్తారు. ఎవరినైనా నమ్మిస్తారు. రంగుల ప్రపంచంలో తేలుస్తుంటారు. మాయ మాటలు చెప్పి బెరిడీ కొట్టిస్తుంటారు. ఇలాంటి వేషాలు వేసేవారు ఎవరో చిన్నా చితకా వ్యక్తులు కాదు. పెద్ద పేరు వున్న వాళ్లే ఎక్కువ మోసాలు చేస్తుంటారు. వాళ్లనే అందరూ నమ్ముతుంటారు. అందుకే మోసాలు చేయడానికి చాలా సులువన్నది చేసి చూపిస్తుంటారు. సినిమా తీస్తున్నామంటారు. అవకాశమిస్తామంటారు. వాళ్ల చేతనే ఖర్చులు పెట్టిస్తుంటారు. అంతటి ఘనా పాటీలుంటారు. అలాగే మీకు సొంతింటి దారి చూపిస్తామని చెప్పి, చిత్ర పురిలో ఇళ్లిస్తామని చెప్పి నలభై ఏళ్లుగా మోసం చేస్తూనే వున్నారు. నలభై ఏళ్లుగా ఎదురుచూసేవారు ఎదురుచూస్తూనే వున్నారు. మోసపోయిన వారు కూడా ఇంకా ఆశతో బతుకుతున్నారు. ఇప్పటికి చిత్ర పురితో కొత్త వాళ్లను మోసం చేస్తూనే వున్నారు.

### వాళ్ల నుంచి లక్షలు వసూలు చేస్తునే వున్నారు.

గత నలభై సంవత్సరాలుగా కార్మికులను మోసం చేస్తూనే వున్నారు. అయినా ఆ దందా ఆగడం లేదు. అసలు సిసలైన కార్మికులకు న్యాయం జరిగింది లేదు. ఇంకా ఎన్నాళ్లీ మోసాలు అని నేటిధాత్రి ప్రశ్నించడం మొదలు పెట్టింది. కార్మిక లోకంలో కదలిక వచ్చింది. నేటిధాత్రి చిత్రపురిలో జరుగుతున్న మోసాల మీద వరుస కథనాలు రాస్తూ వచ్చింది. దాంతో ఆ సొసైటీ చైర్మన్ నేటిధాత్రి వార్తలకు కౌంటర్ ఇచ్చే క్రమంలో నేనేంతో సుద్దపూసను అని చెప్పుకునే ప్రయత్నం చేశాడు. కాని కుదరలేదు. ఆ తర్వాత నేటిధాత్రి రాసిన కథనంతో అనిల్ వల్లభనేని కధ అడ్డం తిరిగింది. వల్లభనేని అనిల్ చెప్పేదాంలో ఏ ఒక్కటీ నిజం కాదని నేటిధాత్రి తేల్చేసింది. అందులో ఒక్కటి కూడా వాస్తవం కాదని అనేక ఆధారాలు బైట పెట్టింది. కార్మిక లోకాన్ని పెద్దలు ఎప్పటినుంచో మోసాలు చేస్తూ వస్తున్నారు. కార్మికుల కడుపు కొడుతూనే వున్నారు. వాళ్లకు రావాల్సిన స్థలాలను కొట్టేస్తూనేవున్నారు. కట్టిన ఇండ్లలో వారి పేరు లేకుండా చేశారు. వారికి గూడు లేకుండా మోసం చేస్తూనేవున్నారు. వాళ్ల నుంచి లక్షలకు లక్షలు వసూలు చేశారు. పేరుకు చిత్ర పురి కాని కాని సినీ కార్మికులు కాని వారికి అమ్ముకున్నారు. ఒక్కో ప్లాట్‌ను ఇద్దరికి, ముగ్గురికి రిజిస్ట్రేషన్లు చేశారు. సొసైటీ పేరుతో చేసిన మోసాలు ఒకటి కాదు, రెండు కాదు..లెక్కలేనని తప్పులు చేశారు. కార్మికులను నిండా దోచుకున్నారు. కార్మికుల కష్టంతోనే పెద్ద మనుషులుగా చెలామణి అవుతున్నారు. వారి చెమట చుక్కలతో పెద్దలు బతుకుతున్నారు. విలాసవంతమైన జీవితాలు గడుపుతున్నారు. అదే కార్మికులను చిన్న చూపు చూస్తున్నారు. అంతటి దుర్మార్గులు ఎంతో మంది చిత్ర పరిశ్రమలోవున్నారు. చిత్ర పురిలో జొరబడ్డారు. ఇంత కాలానికి పాపం పండింది. నేటిధాత్రి అక్షరం శక్తి అందరికీ అర్థమైంది. వల్లభనేని అనిల్ సాగిస్తున్న అరాచలకాలు వెలుగులోకి తెచ్చింది. అంతకు ముందు ఏం జరిగిందన్నదానిపై కూడా కథనాలు అందించింది. దాంతో కదలిన కార్మికల లోకం, అనిల్‌తోపాటు మరి కొంత మంది మీద పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. దాంతో అనిల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కొంత మంది పరారీలో వున్నట్లు పోలీసులు చెబుతున్నారు. అంటే కార్మికుల జీవితాలతో ఎలా ఆడుకున్నారో అర్థమౌతోంది. ఆది నుంచి చిత్రపురిలో కొన్ని వేల కోట్ల కుంభకోణం జరిగిందనేది కార్మిక వర్గాలు చెబుతున్న మాట. ఎవరికి వారు పెద్దలు దోచుకోవాల్సిందంతా దోచుకున్నారు.

### కార్మికులకు న్యాయంగా రావాల్సిన ప్లాట్లను ఇష్టాను రీతిన అమ్ముకున్నారు.

అసలుచిత్ర పురిలో ఎవరికి ఇండ్లు వుండాలి? కేవలం చిన్న చన్ని ఆర్టిస్టులు, 24 శాఖలకు చెందిన కార్మికులకు వుండాలి. కాని చిత్ర పురి కాలనీలో నిర్మాతలకు ఇండ్లు వుండడం ఏమిటి? దర్శకులకు వుండడం ఏమిటి? హీరోలకు కేటాయించడం ఏమిటి? పోలీసుశాఖలో పనిచేసేవారికి వుండడం ఏమిటి? రాజకీయ నాయకులకు వుండడం ఏమిటి? వీళ్లంతా ఎవరు? వీళ్లకు సినీ రంగానికి సంబంధం ఏమిటి? మరీ విడ్డూరమేమిటంటే ఐటి ఉద్యోగులకు కూడా చిత్రపురిలో ఫ్లాట్లు వున్నాయి. అమెరికాలో వున్నవారికి కూడా చిత్రపురిలో ఫ్యాట్లు వున్నాయి. ఇంతకన్నా దుర్మార్గమేమైనా వుంటుంది. ఇంతటి దౌర్భాగ్యం ఎక్కడైనా వుంటుందా? అందుకే పరిశ్రమకు చెందిన కార్మికులు నేటిదాత్రిని ఆశ్రయించి తమ గోడు వెల్లబోసుకున్నారు. అప్పుడు నేటిదాత్రి చిత్రపురిలో అక్రమాలపై కథనాలు మొదలు పెట్టింది.

### నేటిధాత్రి కథనాలతో వచ్చిన స్పందన వల్ల కార్మిక లోకంలో కదలిక వచ్చింది.

నేటిధాత్రిలో వచ్చిన వరస కథనాలతో ప్రభుత్వంలో కూడా చలనం వచ్చింది. గత ప్రభుత్వంలోని పెద్దలు కూడా చిత్ర పురి గద్దలకు సహకరించారన్న వార్తలు అనేకం వున్నాయి. కాని కొత్త ప్రభుత్వం చిత్రపురిలో జరిగిన అన్యాయాలపై దృష్టిపెట్టింది. నేటిద్రాత్రి కథనాలతో చిత్రపురిపై సమీక్షకూడా జరిగింది. అసలు ఏంజరుగుతుందో తెలుసుకున్నది. అధికారులుకు ఆదేశాలు జారీ చేసింది. అందుకే చిత్ర పురి పెద్దలపై ఎలాంటి పిర్యాధులైనా స్వీకరించని పోలీసు యంత్రాంగం వెంటనే కార్మికులు ఇచ్చిన పిర్యాధును స్వీకరించారు. సొసైటీ చైర్మన్ అనిల్‌ను అరెస్టుచేశారు. వారే కాకుండా మరి కొందరి మీద కూడా చిత్రపురిలో మోసపోయిన వాళ్లు పిర్యాధు చేశారు. కాకపోతే వాళ్లు అందుబాటులో లేరు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు సమచారం. అయితే ప్రభుత్వ పెద్దలు వారిని దగ్గరకు రానివ్వడంలేకపోవడం వల్ల ఇతర మార్గాలతో ప్రభుత్వ పెద్దలను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపురిలో జరిగిన అన్యాయం మీద ఉక్కుపాదం మోపాలనే చూస్తున్నారు. కార్మికులకు అన్యాయం చేసిన వారు ఎంత పెద్దవారైనా సరే వదిలిపెట్టకూడదన్న నిర్ణయంతో వున్నట్లు సిఎంవో వర్గాలు చెబుతున్నాయి. అసలు చిత్రపురిలో సినీ పెద్దలలైన 250 మందికి పెద్దఎత్తున స్థలాలు కేటాయించడమేమిటి? వాటిలో రో హౌజ్‌ల పేరుతో విల్లాలు నిర్మాణం చేసుకోవడమేటి? కార్మికుల స్థలాలలో వారు పాగా వేయడమేమిటి? అక్రమంగా నిర్మాణం చేసిన రోహౌజ్‌లను కూల్చేయాలని ఆదేశాలున్నా, అదికారులు ఎందుకు వెనకడుగు వేస్తున్నారు. సొసైటీ చేసిన బాగోతాలు అన్నీ వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలైన రోహౌజ్‌లను కూల్చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఆ రోహౌజ్‌లు కూల్చేస్తే అక్కడ కొన్ని వందల మంది కార్మికులకు ఫ్లాట్స్ నిర్మాణం చేసి ఇవ్వొచ్చు. కార్మికులు ఎప్పటినుంచో జమ చేసుకున్న సొమ్మంతా సొసైటీలో మూలుగుతోంది. కాని కార్మికులకు ఇండ్లు లేవు. నిర్మాతలు, హీరోలకు మాత్రం రో హౌజ్‌ల నిర్మాణం జరిగిపోయింది. ఇది కార్మికులన నిలువునా ముంచడం కాదా? వారి హక్కులను హరించడం కాదా? చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్టు కాదా? అందుకే ముందు రోహౌజ్‌లు ఎవరికి కేటాయించారో వెలుగులోకిరావాలి. ఆ ఇండ్లన్నీ కూల్చేయాలి? కార్మికులను ఇప్పటి వరకు మోసం చేసిన వాళ్లందిరిపై కేసులు నమోదు చేయాలి. వారిని కటకటాల వెనక్కి పంపాలి. ఇది కార్మికులు చేస్తున్న డిమాండ్. కార్మికలందరికీ న్యాయం జరగాలి. న్యాయంగా వారికి రావాల్సన ఇండ్లు వారికి రావాలి. ఇదే నేటిదాత్రి డిమాండ్.

మీరు మన నేటిధాత్రిలో
ఈ వార్తను వినడానికి,చదవడానికి
క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999